



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 22-08-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 294 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## అంతిమ 'సంస్కారం' ఉండాల్సిందే

- ఖనన, దహన వాటికలు లేక ఇప్పటికీ కొన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు
- గౌరవంగా, హుందాగా జీవించడం జీవించే హక్కులో భాగం
- ఇది కేవలం జీవించి ఉన్నవారికే కాదు.. మృతదేహాలకూ వర్తిస్తుంది
- కుల, మత, ప్రాంత, లింగ బేధాలు లేకుండా దహన, ఖనన వాటికలు ఏర్పాటు చేయండి

- రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలకు హైకోర్టు ఆదేశం

అమరావతి: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటుతున్నా చాలా గ్రామాలు, పట్టణాల్లో ఇప్పటికీ దహన, ఖనన సౌకర్యాలు లేక కొన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతుండటం దురదృష్టకరమని హైకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. గౌరవంగా, హుందాగా జీవించడం రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కులో భాగమని పేర్కొంది. ఇది జీవించి ఉన్నవారికే కాకుండా.. మృతదేహాలకు కూడా వర్తిస్తుందని తేల్చిచెప్పింది. ఇదే అంశాన్ని సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో నొక్కి వక్కాణించిందని గుర్తు చేసింది. ఈ అంశం తీవ్రతను పరిగణనలోకి తీసుకుని.. కుల, మత, ప్రాంత, లింగ బేధాలతో సంబంధం లేకుండా మరణించిన వ్యక్తుల అంతిమ సంస్కారాలు వారి వారి కట్టుబాట్లు, విశ్వాసాల ప్రకారం జరిగేలా దహన, ఖనన వాటికలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలను ఆదేశించింది. గుంటూరు జిల్లా పెదకాకానిలో సర్వే నంబర్ 153లోని భూమిని ఎస్సీల శ్మశాన వాటికకు కేటాయించేందుకు సర్వే చేయాలని అధికారులకు స్పష్టం చేసింది. ఒకవేళ ఆ భూమి కబ్జాకు గురైతే కబ్జాదారులను ఖాళీ చేయించాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ తాజాగా తీర్పు వెలువరించారు.



### ఇదీ వివాదం...

గుంటూరు జిల్లా పెదకాకానిలో సర్వే నం.153లోని 0.95 సెంట్ల భూమిలో 0.71 సెంట్ల భూమిని హిందూ శ్మశాన వాటిక కోసం కేటాయించారు. మిగిలిన 0.24 సెంట్లను తమ శ్మశాన వాటికకు కేటాయించాలని ఎస్సీలు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీన్ని సవాల్ చేస్తూ గొట్టిముక్కల రామయ్య, మరికొందరు పిటిషన్ వేశారు. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తి జస్టిస్ బట్టు

తరువాయి 2లో..

## స్మార్ట్ సిటీ ప్రాజెక్టు 25వ బోర్డు మీటింగ్



విశాఖపట్నం : స్మార్ట్ సిటీ ప్రాజెక్టు 25వ బోర్డు మీటింగ్ ను స్మార్ట్ సిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావు అధ్యక్షతన జివిఎంసి ప్రధాన కార్యాలయం నందు కమిషనర్ ఛాంబర్ లో శనివారం జరిగినది. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో జరుగుతున్న పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా చైర్మన్ కు స్మార్ట్ సిటీ సభ్యులు, డా. జి. సృజన వివరించారు. స్మార్ట్ సిటీ నిధుల ద్వారా నగరంలో పలు ప్రాంతాలలో మొత్తం 60 పనులు చేపట్టగా, వాటిలో 44 పనులు ఇప్పటికే పూర్తయినవని, 15 పనులు వివిధ దశలలో ఉన్నాయని, టెండరు దశలో ఒక పని ఉందని తెలియజేశారు. జరిగిన పనులు, జరుగుతున్న పనులు వివరాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి బోర్డులో ప్రవేశపెట్టిన 56 అజెండాలలో ఉన్న పనులను చర్చించి, వాటిపై తగు నిర్ణయం బోర్డు కమిటీ సభ్యులతో కలిపి తీసుకున్నారు.

ఈ సమావేశంలో కమిషనర్ డా. జి. సృజన, సి.ఎం.డి.(ఎపిఇపిడిసిఎల్) కె. సంతోష రావు, డి.టి.సి, విశాఖపట్నం, జి. సి. రాజారత్నం, ఎ.యు. ప్రొఫెసర్సు పి. వేణి, మహమ్మద్ వజీర్, జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు, ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణ రాజు, ఛీఫ్ సిటీ ప్లానర్ ఆర్.జె. విద్యుల్లత పాల్గొనగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎపియుఎఫ్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ పి.బసంత్ కుమార్, విశాఖ పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, చార్టెడ్ అకౌంటెంట్ పి. దుర్గా పవన్ కుమార్ పాల్గొన్నారు.



## దిశా (ఎఓఎస్)కు స్పందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసలు

విశాఖపట్నం : విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగారావు, ఐపిఎస్., విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చౌడువాడ గ్రామంలో ఆగస్టు 20, తెల్లవారి 2గంటల సమయం లో జరిగిన సంఘటన గురించి దిశా ఎఓఎస్ కాల్ లో సమాచారం అందుకున్న పోలీసులు, సకాలంలో సంఘటనా స్థలంకు చేరుకొని, బాధితులను త్వరితగతిన ఆసుపత్రికి తరలించి, వారి ప్రాణాలు కాపాడిన పోలీసు అధికారులను, సిబ్బంది విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగారావు ఆగస్టు 21, శనివారం రేంజ్ కార్యాలయంలో వారిని ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను, ప్రోత్సాహక నగదు బహుమతులను

తరువాయి 2లో..

## సమాచారం అందిస్తే రూ.5లక్షల రివార్డు : సీబీఐ

కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ కీలక ప్రకటన చేసింది. కేసుకు సంబంధించి సమాచారం అందిస్తే రివార్డు ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. కచ్చితమైన, నమ్మదగిన సమాచారం ఇస్తే రూ.5లక్షలు అందజేస్తామని స్పష్టం చేసింది. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీబీఐ అధికారులు వెల్లడించారు. వారు ఫోన్ నంబర్ల ద్వారా కానీ, కార్యాలయంలో గానీ తమను సంప్రదించవచ్చని తెలిపారు. దాదాపు ఏడాది నుంచి ఈ కేసుపై విచారణ చేస్తున్న సీబీఐ అనేక మంది అనుమానితులను ఇప్పటికే పలు దఫాలు ప్రశ్నించింది. మూడు నెలల కిందట నాలుగో దఫా విచారణ చేపట్టిన సీబీఐ.. వరుసగా 76 రోజుల నుంచి విచారణ జరుపుతోంది. ఈ హత్య కేసులో స్పష్టమైన ఆధారాలు సేకరించాల్సి ఉన్నందున.. నమ్మకమైన సమాచారం ఎవరి దగ్గరైనా ఉంటే దాన్ని సేకరించేందుకు సీబీఐ ఈ ప్రకటన ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు 76వ రోజు కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో అనుమానితులను

తరువాయి 2లో..

## గ్రామ స్థాయి పరిపాలన జరిగేందుకు సచివాలయాలు

- నారాయణపురంలో నూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రారంభించిన మంత్రి డాక్టర్ సీదిరి



పలాస : ప్రజలకు పారదర్శకంగా పాలన అందాలంటే గ్రామ పరిపాలనా విభాగం అభివృద్ధి చెందాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస నియోజకవర్గం మందస మండలం లోని నారాయణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను మంత్రి డాక్టర్ అప్పలరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పథకాలు సత్వరమే అందుకోవడం తోపాటు ప్రజా పరిపాలనా విభాగం మెరుగు పరిచేందుకు సచివాలయాలు ఉపయోగ పడతాయని అన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో గ్రామ పరిపాలన జరిగితే గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని సీఎం భావించి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని సాహసం ఆంధ్రప్రదేశ్ మాత్రమే చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంటే ఎలా ఉండాలో దేశానికి ఆంధ్రప్రదేశ్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక రోల్ మోడల్ అని తెలిపారు. వ్యవస్థల్లో లోపాలు ప్రజలపై భారం పడకూడదని ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమం, అభివృద్ధి తక్షణమే అందేలా చూసే బాధ్యత సచివాలయ వ్యవస్థ చూసుకుంటుందని అన్నారు. సచివాలయాలు అన్ని గ్రామ అభివృద్ధికి దేవాలయాలు అని అన్నారు. ప్రజా పరిపాలనలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి గ్రామ స్వరాజ్యం దిశగా ప్రయాణం చేస్తున్న మనం నారాయణపురం లో సచివాలయంకు నూతన భవనం ప్రారంభించుకుంటున్నామని అన్నారు. అంతే కాకుండా వ్యవసాయంలో సమూల మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో ఆరుగాలం కష్టపడే రైతుకు భరోసాగా

తరువాయి 2లో..

## కొత్తగా 1,217 కేసులు.. 13 మరణాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ కేసులు వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 61,678 శాంపిల్స్ పరీక్షించగా.. 1,217 కేసులు, 13 మరణాలు నమోదయ్యాయి. కృష్ణా జిల్లాలో అత్యధికంగా నలుగురు మృతిచెందగా.. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ముగ్గురు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 200,1255కి చేరగా.. మరణాల సంఖ్య 13,715కి పెరిగింది. కొత్తగా మరో 1535 మంది బాధితులు వైరస్‌నుంచి కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా రికవరి అయినవారి సంఖ్య 19,72,399కి చేరిందని వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. రాష్ట్రంలో ప్రస్తుతం 15,141 యాక్టివ్ కేసులున్నాయి.

## జివిఎంసి కి ప్రతిష్టాత్మక వాటర్ ప్లస్ సర్టిఫికెట్

- జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం : జివిఎంసి ప్రతిష్టాత్మకమైన వాటర్ ప్లస్ సర్టిఫికేట్ వచ్చిందని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో ఆది నుంచి జాతీయ స్థాయిలో ఇప్పటికే పలు అవార్డులు సొంతం చేసుకున్న గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్. శుక్రవారం నాడు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన వాటర్ ప్లస్ సర్టిఫికేట్ ను సొంతం చేసుకొని ఇండోర్ కి ధీటుగా జాతీయ స్థాయిలో మరోసారి ఋజువు చేసిందని కమిషనర్ తెలిపారు. వాటర్ ప్లస్ సరిటిఫికేటే కొరకు జూలై నెలలో కేంద్ర బృందం నగరంలో పలు ప్రాంతాలలో పర్యటించి సామాజిక మరియు పబ్లిక్ మరుగుదొడ్లులను, పార్కులను, పబ్లిక్ ప్రాంతాలను, వ్యక్తిగత మరుగు దొడ్లను, డ్రైన్స్, సెప్టిక్ ట్యాంక్ డిస్పోసల్ వ్యవస్థ, మరుగు నీటి శుద్ధి కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి విశాఖ మహా నగరానికి వాటర్ ప్లస్ సర్టిఫికెట్ ను ప్రధానం చేశారని, వాటర్ ప్లస్ సర్టిఫికెట్ కొరకు కీలకమైన శుద్ధి చేసిన మరుగు నీరును తిరిగి వినియోగించండంలో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ హెచ్.పి.సి.ఎల్., స్టీల్ ప్లాంట్, గోల్ఫ్ క్లబ్, మీడియన్ ప్లాంటేషన్ అభివృద్ధి, వినియోగించండంలో కొరకు వేసిన ముందస్తు ప్రణాళికలు దోహదం చేసాయన్నారు. కేంద్ర బృందం నగరంలోగల వివిధ ప్రజా మరియు సామాజిక మరుగుదొడ్లులను తనిఖీ చేసి ప్రతి మరుగుదొడ్లు

కూడా అత్యుత్తమ స్థాయిలో ఉన్నాయి అన్ని కితాబిచ్చారని, అలాగే ఇళ్ళు మరియు అపార్టుమెంట్లు నుంచి మల వ్యర్థాల సేకరణల, తరలింపు మరియు వాటి ట్రీట్మెంట్ కొరకు అవలంబిస్తున్న శాస్త్రీయ పద్ధతులకు కూడా కేంద్ర బృందం వారు ప్రశంసించదన్నారు.

నగరంలో గల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు ఏర్పాటు చేసిన రోబోటిక్ మెషిన్ , 24/7 ఫిర్యాదులు శ్వీకారణ వ్యవస్థ నగరాన్ని జాతీయ స్థాయిలో మరోసారి విశాఖపట్నం యొక్క కీర్తిని తెలియజేసిందన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షన్-2021లో మెరుగైన ర్యాంక్ కొరకు ఈ వాటర్ ప్లస్ సర్టిఫికెట్ చాలా కీలకమైనదని కమిషనర్ తెలియజేశారు.




# మంచినీటి సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం : జివిఎంసి రైవాడ మంచినీటి సరఫరా పథకం ద్వారా నరవ నుండి టిఎస్.ఆర్. కు వచ్చు మంచినీటి సరఫరా జరుగు ప్రధాన 800 ఎం.ఎం.గల డి.ఐ. పైపులైను బిర్లా జంక్షన్ వద్ద శ్రీ లక్ష్మీ నివాసం అపార్ట్మెంట్ కు బల్క్ కనెక్షన్ అనుసంధానము చేయుటకు తేదీ.23.08.2021న ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మంచినీటి సరఫరా నిలిపి వేయబడునని జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ (వాటర్ సప్లై విభాగము) తెలియజేశారు.

**మంచినీటి సరఫరా జరగని ప్రాంతాలు:**

3వ జోన్ పరిధిలో డాక్టర్స్ కోలనీ, ఎంఎంటిసి కోలనీ, ఎపిఎస్ఇబి కోలనీ, అంబేద్కర్ నగర్. కోలనీ, గాంధీ నగర్ ఏరియా, రామకృష్ణ నగర్, శంకర మఠం మెయిన్ రోడ్, చాకలి పేట, లలిత నగర్, చైతన్య నగర్, నక్కవాని పాలెం, క్రాంతి నగర్, ఎన్.హెచ్ - 16 రోడ్డు, కెప్టెన్ లైన్ ఏరియాస్, ఇందిరా గాంధీ బొమ్మ లైన్, 80 అడుగుల రోడ్డు మొదలగునవి. 5వ జోన్ పరిధిలో లక్ష్మీ నారాయణ పురం-1 2, లెపర్స్ కోలనీ, కస్తూరి నగర్-1, శాంతినగర్-1, 2,సంజీవయ్య కోలనీ, కప్పరాడ, తిక్కవానిపాలెం, జై ప్రకాష్ నగర్, మహాత్మా గాంధీ నగర్, ఇందిరా నగర్ 2 నుండి 5 వరకు, బాపూజీ నగర్, పెద్ద కొత్తూరు, అరుంధతి నగర్, రాంజీ ఎస్టేట్, మాధవధార, మాధవధార ఉడా అవుట్, మర్రిపాలెం, మర్రిపాలెం ఉడా లేఔట్, ఎన్.జి.జి.ఒస్ కోలనీ, కంచరపాలెం, కరాసా, గ్రీన్ గార్డెన్స్, శివ నగర్, జ్యోతినగర్, పార్వతి నగర్, శాంతి నగర్, తుమ్మడి పాలెం, హుస్సేన్ సాగర్, ఆర్.పి. పేట. 8వ జోన్ పరిధిలో లక్ష్మీ నగర్ ఎఫ్ బ్లాక్ పార్క్, సి డి బ్లాక్ పార్క్, శ్రీనివాస్ నగర్, ఆర్.ఆర్.వి. పురం రజక కోలనీ మొదలగునవి. కావున ప్రజలకు త్రాగునీటి కొరకు కలుగు అసౌకర్యానికి చింతిస్తూ, జివిఎంసి మంచినీటి సరఫరా విభాగం వారికి....

నగర ప్రజలు సహకరించవలసిందిగా కమిషనర్ వారి తరపున పర్యవేక్షక ఇంజినీరు తెలియజేశారు.

## లోకుల గాంధీ మరణం పార్టీకి తీరని లోటు



గాజువాక : బీజేపి ప్రదాన కార్యదర్శి లోకుల గాంధీ డెంగ్యూ జ్వరంతో నిన్న రాత్రి 12 గం లకు కేజిహెచ్ అకాల మరణం చెందారు. వారి పార్థివ దేహానికి పూల మాల వేసి గణ నివాళు లర్పించిన బీజేపి నేతలు కరణంరెడ్డి నరసింగరావు బాలరాజేశ్వరరావు పరశురాంరాజు లు మాట్లాడుతూ లోకుల గాంధీ మరణం పార్టీకి తీరని లోటని ఆయన అకాల మరణానికి చింతిస్తూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియపరుస్తున్నామని అన్నారు.

# ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించండి

### - జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన



విశాఖపట్నం : ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ప్రజలను విజ్ఞప్తి చేశారు. శనివారం ఆమె ఐదవ జోన్ 57వ వార్డు పరిధిలోని తుమ్మడిపాలెం పరిసర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ ముర్రు వాణితో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నగరంలో వర్షాలు పడుతున్నందున ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, ఫ్రిజ్ వెనుక భాగంలో ఉన్న ట్రే లోని నీరు నిల్వ లేకుండా చూడాలని, పూల కుండీలు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ సీసాలలో నీరు చేరకుండా చూడాలని, ప్రతీ శుక్రవారం "డ్రై డే" గా పాటించాలని సూచించారు. రోడ్డు, ఖాళీ స్థలాలో నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయాలని, కాలువలలోని చెత్త తొలగించి వర్షపు నీరు పోయే

విధంగా చూడాలని, వార్డులో మలేరియ, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా స్ప్రేయింగ్ చేయించాలని, దోమల నివారణకు ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా తెలియపరచాలని, ఫీవర్ సర్వే ప్రతీ రోజూ చేయాలని మలేరియా అధికారులను ఆదేశించారు. పిన్ పాయింట్ వారిగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేసి, ఎవ్వరికి కేటాయించిన పనిని వారిచే చేయించాలని, వార్డులోని పారిశుధ్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి ఆదివారం సెలవు ఉన్నందున శనివారం సిబ్బంది తక్కువగా హాజరు అవుచున్నారని అందువలన సిబ్బందిపై పని భారం అధికమవుతుందని, అలా కాకుండా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. డోర్ నం. 57-25-25 గల బిల్డింగు ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న ఇల్లు ప్లాన్ ఉందాఅని, ఇంటి చుటూ ప్లాన్ ప్రకారం ఖాళీ స్థలం వదిలి ఇల్లు నిర్మిస్తున్నారా అని ప్లానింగు కార్యదర్శిని ఆరా తీశారు. బిల్డింగు ప్లాన్

ప్రకారమే నిర్మించేలా చూడాలని టౌన్ ప్లానింగ్ కార్యదర్శి కి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ కు ఆదేశించారు. అనంతరం, స్థానిక ప్రజలతో మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు నిర్వహణ, త్రాగు నీరు సదుపాయం, వాటిపై ఏమైనా ఇబ్బందులు ఉంటె తెలపాలని చెప్పారు. అన్ని పనులు సక్రమంగానే జరుగుతున్నాయని ప్రజలు కమిషనర్ కు వివరించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డా. కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, ఐదవ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్య నిర్వాహక ఇంజినీరు (మెకానికల్) చిరంజీవి, ఎఎంఒహెచ్ రాజేష్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ విజయ కుమార్, శానిటరీ సూపర్వైజర్ కిషోర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో డ్రైవర్ మృతి



కొయ్యూరు : కొయ్యూరులో జరుగుతున్న రోడ్డు పనిలో అపశృతి చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై రేవళ్ల గ్రామానికి చెందిన కోనా సాయి(22) మృతి చెందాఇడు. దీనిలో రేవళ్ల కొయ్యూరులో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సోమవారం చేనేత వస్త్రాలు



శ్రీకాకుళం : ప్రతి సోమవారం ఖాదీ, చేనేత వస్త్రాలు ధరించడం సాంప్రదాయంగా పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీ చేస్తూ పొందూరు ఖాదీ జాతీయ, అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిందని అయినప్పటికీ ఖాదీ, చేనేతకారుల ఆర్థిక స్థితి గతులు అనుకున్న స్థాయిలో ఉండడం లేదని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఖాదీ, చేనేత కార్మికులకు తగిన ప్రోత్సాహం అందించి వారి జీవన పరిస్థితులు మెరుగుకావడానికి తోడ్పాటును అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం నేతన్న నేస్తం పథకం కింద మగ్గాలు ఉన్న కార్మికులకు ఏడాదికి 24 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల క్రింద చేయూతను ఇస్తున్నాయని ఆయన తెలియజేస్తూ జిల్లాలో చేనేత కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుకు ప్రజల సహకారం అవసరమని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి సోమవారం ఖాదీ, చేనేత వస్త్రాలను ధరించి ఖాదీ, చేనేత కార్మికులకు సంఘీభావం ప్రకటించడమే కాకుండా సహకారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏకలవ్య పాఠశాలలు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్



శ్రీకాకుళం : ఐ.టి.డి.ఎ పరిధిలో చేపడుతున్న ఏకలవ్య పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. ఏకలవ్య పాఠశాల జిల్లా స్థాయి కమిటీ సమావేశం సీతంపేట ఐ.టి.డి.ఏ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏకలవ్య టీచర్ల పోస్టుల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బడ్జెట్ నిధులు విడుదల కోసం డైరెక్టర్ కు లెటర్ రాయాలని కలెక్టర్ సూచించారు. తొలుత ఏకలవ్య పాఠశాలల తరగతులు జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్న ఆయన ఉపాధ్యాయులకు అవసరమయ్యే శిక్షణను ఇప్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీలో ఉన్న ఎడ్యుకేషన్ ప్రతినిధులు వారి పరిధిలోని పాఠశాలను తనిఖీ చేయాలని సూచించారు. ఏకలవ్య పాఠశాలల అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.శ్రీధర్, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీపతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.సి.చంద్రనాయక్, ఇన్ ఛార్జ్ జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ, సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ అధికారి యస్.తిరుమల చైతన్య, డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆచార్య బిడ్డిక అడ్డయ్య, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కమల, ఐ.టి.డి.ఎ ఓ.ఎస్.డి యుగంధర్, ఏకలవ్య పాఠశాలల ప్రిన్సిపాల్స్ పి.శ్రీనివాసులు, వి.సుబ్రమణ్యం, గురుకులం సెల్ ఇన్ ఛార్జ్ వెంకటేశ్వర్లు, కమిటీ ఎడ్యుకేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సమాచారం అందిస్తే రూ.5లక్షల రివార్డు : సీబీఐ

అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇవాళ విచారణకు వివేకా ఇంట్లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసిన ఇదాయతుల్లా హాజరయ్యారు. హత్య జరిగిన రోజు ముందుగా వివేకా మృతదేహానికి ఇదాయతుల్లానే ఫొటోలు తీసినట్లు గుర్తించారు. అందులో భాగంగానే సీబీఐ అధికారులు అతడిపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం. అనంతపురం జిల్లాకు చెందిన విజయ్ శంకర్‌రెడ్డి కూడా విచారణకు హాజరయ్యారు.

## అంతిమ 'సంస్కారం' ఉండాల్సిందే

దేవానంద్ విచారణ జరిపారు. కోర్టు ఆదేశాల మేరకు పెదకాకాని తహసీల్దార్ కౌంటర్ దాఖలు చేశారు. 0.24 సెంట్ల ప్రభుత్వ భూమిని పిటిషనర్లు ఆక్రమించుకుని సాగు చేస్తున్నారని కోర్టుకు నివేదించారు. గత 50 ఏళ్లుగా ఎస్సీలు సదుపాయాలు లేక చెరువు కట్టపైనే అంతిమ సంస్కారాలు చేస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జి.. ఐపీసీ సెక్షన్ 297 శ్మశాన వాటికల దురాక్రమణ నుంచి, అంతిమ సంస్కారాలు సక్రమంగా సాగించే విషయంలో తగిన రక్షణ కల్పిస్తోందన్నారు. శ్మశానాలకు భూమి కేటాయింపు, వాటి నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలపై ఉందన్నారు.

## గ్రామ స్థాయి పరిపాలన జరిగేందుకు సచివాలయాలు

ఉండాలనేది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక లక్ష్యంగా పనిచేస్తున్నారు. రైతుకు నిత్యం తోడుగా ఉండాలని రైతు సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేసేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు సంక్షేమానికి భాటలు వేస్తున్న రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత కూడా వైసిపి ప్రభుత్వానిదే అని అన్నారు. ప్రతి గ్రామం సర్వతోముఖాభివృద్ధి జరగాలని కోరుకుంటున్నామని అన్నారు. అంతే కాకుండా ప్రజా ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరచడమే ధ్యేయంగా ప్రతి సచివాలయం వద్ద ప్రజా ఆరోగ్య కేంద్రం నిర్మించారు ఈ ఆరోగ్య కేంద్రం ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. వైద్యం అందని గ్రామాలకు నేడు సచివాలయాల చెంతనే వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అందరూ ఆరోగ్యంగా ఉండేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తోపాటు మందస మండలం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులతో పాటు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మందస మండలం ఎమ్మార్వో, ఎంపిడిఓ, అగ్రికల్చర్ ఏడి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దిశా (ఎఓఎస్)కు స్పందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసలు



అందజేశారు. రాష్ట్ర డిజిపి గౌతం సవాంగ్, ఐపిఎస్ ఆదేశాలతో విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగారావు ఈ కేసులో క్రియాశీలకం గా వ్యవహరించిన విజయనగరం జిల్లా ఎస్పీ ఎం. దీపిక, విజయనగరం డిఎస్పీ పి.అనిల్‌కుమార్, పూసపాటిరేగ ఎస్స్ ఆర్. జయంతి, కానిస్టేబులు కె. దామోదరరావు, హెంగార్డు కె.సత్యన్నారాయణలను తన కార్యాలయంకు పిలిపించి, దిశా ఎఓఎస్ కు వారు స్పందించిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగరాఅవు మాట్లాడుతూ - దిశా (ఎఓఎస్)కు తెల్లవారి 03-07 గంటల సమయంలో కాల్ రావడంతో పోలీసులకు సమాచారం అందడం, రాత్రి బీటు డ్యూటీ విధులు నిర్వహిస్తున్న కాని స్టేబులు కె.దామోదరరావు, సత్యన్నారాయణరావులు అధికారుల ఆదేశాలతో వర్షం పడుతున్నా, తడుస్తూ, వారున్న ప్రాంతానికి 25 కి.మీ.ల దూరంలో ఉన్న సంఘటనా స్థలానికి కేవలం 21 నిమషాల్లోనే చేరుకున్నారన్నారు. బాధితులను ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో వెంటనే వారు కాలిన గాయాలతో ఉన్న ముగ్గురు బాధితులను ఆటోలో భోగాపురం సిహెచ్ సి చికిత్స నిమిత్తం తరలించారన్నారు. అక్కడ ప్రాధమిక చికిత్స అందించిన తరువాత బాధితులను 108 వాహనంలో విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం తరలించారన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత కల్పించడంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక కూడా సమయానుకూలంగా స్పందించి, సంఘటన తీవ్రతను పెద్దది కాకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించి, నిందితుడ్ని 10గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారని డిఐజి ప్రశంసించారు. ఈ కేసులో బాధితులకు చికిత్స అందించేందుకు, అదే విధంగా నిందితుడ్ని త్వరితగతిన పట్టుకొని, అరెస్టు చేసేందుకు విజయనగరం డిఎస్పీ పి.అనిల్ కుమార్, పూసపాటిరేగ ఎస్ఎఆర్.జయంతి, కానిస్టేబుల్ కె.దామోదరరావు, హెూం గార్డు కె.సత్యన్నారాయణలను విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగారావు ప్రత్యేకంగా అభినం దించి, ప్రశంసా పత్రాలను, ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక, విజయనగరం డిఎస్పీ పి. అనిల్ కుమార్, పూసపాటి రేగ ఎస్ఎ ఆర్.జయంతి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బీజేపీ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలి

ములగాడ : భారతీయ జనతా పార్టీనీ క్షేత్రస్థాయి లో బలోపేతం చేసేలా కార్యకర్తలు , నాయకులు కలిసి పని చేయాలని పార్టీ విశాఖ నగర బీజేపీ యువ మోర్చ అద్యక్షుడు కళ్ళ అశోక్ కుమార్ పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం వార్డు లో పర్యటించి చిరు వ్యాపారస్తులకు, ప్రధాన మంత్రి ముద్ర యోజన, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ , ప్రధాన్ మంత్రి స్ట్రీట్ వెండార్స్ ఆత్మ నిర్భర్ నిధి( ప్రధాన్ మంత్రి స్వానిధి) కోసం అవగాహన కల్పించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు 61వ డివిజన్ లో (మండలం) విస్తారకు యోజనలో భాగంగా ఈ కార్యక్రమం , 61 వ వార్డు బీజేపీ అధ్యక్షుడు పంచదార్ల అప్పలరాజు ఆధ్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమంలో యువ మోర్చ అద్యక్షుడు ఎన్ చిన్నా రావు, వార్డు ప్రధాన కార్యదర్శులు జే. పవన్ కుమార్, జీ. నరసింహ రావు పాల్గొన్నారు.

### ఎన్టీపీసీలో నీటిమీద తెలియాడే

# సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా సంజయ్ మదన్ హాజరు





పరవాడ : భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఎన్టీపీసీ (నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ ) సింహాద్రి లో 25 మెగా వాట్స్ సామర్థ్యం గల రిజర్వాయర్ నీటి మీద తేలియాడే సోలార్ పవర్ ప్లాంట్ ను శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ మదన్ హాజరై ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఈడి మోహిత్ భార్గవ్, ఎన్టీ పీసీ జిజిఎం దివాకర్ కౌశిక్, ఈడి పంకజ్ గుప్తా, పిఆర్ఓ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వుడా చిల్డ్రన్స్ థియేటర్ లో గిరిజన సహకార సంస్థ చైర్మన్ గా

### శోభా స్వాతిరాణి ప్రమాణ స్వీకార మహోత్సవం



పాడేరు : రాష్ట్ర గిరిజన శాఖ మంత్రివర్యులు పాముల పుష్పశ్రీవాణి మరియు గౌరవ పాడేరు శాసన సభ్యులు, పాడేరు నియోజకవర్గం, కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి శనివారం విశాఖపట్నంలోని, వుడా చిల్డ్రన్స్ థియేటర్ లో శోభా స్వాతి రాణి గిరిజన సహకార సంస్థ చైర్మన్ గా ప్రమాణస్వీకార చేయుచున్నందున, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై, శోభా స్వాతిరాణి కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి...

గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులు డా.తమర్భ నర్సింగరావు హాజయ్యారు.

## 35వవార్డులో జివియంసి ప్రైమరీ పాఠశాలలో

## జగన్ అన్న విద్యాదీవెన పథకం ద్వారా ప్రతి విద్యార్థికి కిట్లు పంపిణీ



విశాఖపట్నం : 35వ వార్డులో శనివారం మూడు జివియంసి ప్రైమరీ పాఠశాల లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగన్ అన్న విద్యా దీవెన పథకం ద్వారా ప్రతి విద్యార్థి కి ఉచితంగా 1.యూనిఫామ్ 2టెక్స్ట్ బుక్స్ 3.షూ 4.సాక్స్ 5. బెల్ట్ 6.స్కూల్ బేగు 7. వర్క్ బుక్ ఇలా చదువు కోసం అవస రమైన వస్తువులు ఉచితంగా పంపిణీ చేసి అలాగే నాడు నేడు లో భాగంగా గొప్ప కార్యక్రమం చేపట్టారు. ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయాని పని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చేశారు అని అన్నారు గత ప్రభుత్వం 5 సం ల కు కేవలం 5 కోట్ల రూపాయల మంజూరు చేస్తే మనం జగన్ మోహన్ రెడ్డి గారి ప్రజలు ప్రభుత్వం 2 సం ల లో 3500 ల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ప్రతి పక్షాలు చేత కూడా శభాష్ అనే విధంగా పారదర్శకంగా పరిపాలన చేసున్న గొప్ప వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.

# లేగదూడలను విడిచిపెట్టొద్దు- అది మహాపాపం

### - దేవాదాయశాఖ ఆర్జేసీ ఆజాద్





సింహాచలం : అప్పన్నకు ఎవరైనా మొక్కులు సమర్పించుకోవాలంటే బలిష్టమైన పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండే దేశవాళీ ఆవులను సమర్పించాలని జెర్సీ సంకరజాతి దూడలను తొలి పావంచ దద్దరకు తీసుకురావద్దొని కోరారు దేవాదాయశాఖ ఆర్జేసీ ఆజాద్ జబ్బుతో ఉన్న పాలు విడవని దూడలను వదిలిపెట్టడం మహాపాప మన్నారాయన. ఇది తల్లిదండ్రులు ముసలివాళ్లైపోతే వదిలేయడం లాంటిదని చెప్పారు.

అభివర్ణించారాయన. లేగ దూడలకు సంబంధించి సింహాచాలం దేవస్థానం ఈఓ సూర్యకళ ద్వారా అన్ని విషయాలూ తెలుసు కున్నామని ఆజాద్ చెప్పారు.

## వాల్మీకి తెగ(షెడ్యూల్డ్ ఏరియా)ను

## గిరిజన జాతి జాబితాలో చేర్చాలని ఎంపీకి వినతి



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : వాల్మీకి తెగ(షెడ్యూల్డ్ ఏరియా)ను గిరిజన జాతి జాబితాలో చేర్చాలని వాల్మీకి తెగ సభ్యులు శనివారం అరకు ఎంపి గొడ్డేటి మాధవికి వినతిపత్రం అందజేశారు. వాల్మీకి తెగ విషయంలో ఈ మధ్య జరుగుతున్న పిల్లల స్కూల్ అడ్మిషన్స్‌లో వాల్మీకి సబ్ కాస్ట్ కనబడటం లేదని, అలాగే వారి కుల ధృవీకరణ పత్రం (సర్టిఫికెట్) విషయంలో కూడా పలు సమస్యలు తలెత్తుతున్నా నేపథ్యంలో వాల్మీకి తెగ సభ్యులు ఎంపికి విన్నవించారు.

ఈ విషయంపై ఎంపీ స్పందించి ఈ సమస్యను ట్రైబల్ మినిస్టర్ పాముల పుష్పశ్రీవాణి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈరోజే విశాఖ వెళ్లి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా పాతజోగుంపేటలో

# శ్రీగంగాలమ్మ ఆలయం ప్రారంభం



అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ మంత్రి

గొలుగొండ : గొలుగొండ మండలం జోగుంపేట పంచాయతీ పాతజోగుంపేట గ్రామంలో శనివారం శ్రీగంగాలమ్మ తల్లి ఆలయాన్ని ప్రారంభించారు. గ్రామానికి చెందిన పైల గంగన్నతాత కుమారుడు పైల గిరిప్రసాద్, వెంకటరమణమ్మ దంపతులు సుమారు రూ.15లక్షలతో ఈ ఆలయాన్ని నిర్మించారు. అలాగే విధంగా లాలం బుజ్జి, రామరాజేశ్వరి దంపతులు విగ్రహాన్ని అందించారు. ఈ నేపథ్యంలో ఆలయ నిర్మాణం పూర్థి కావడంతో శనివారం వేదమంత్రోత్సవాల మధ్య ఆలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 500 మందికి అన్నసమారాధాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జువ్వల లక్ష్మి, జవ్వల దేముడు, మాజీ ఎంపిపి అడిగర్ల అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ సుర్ల సీతారామ్మూర్తి, పాతమల్లంపేట టీడీపీ నాయకులు గెడ్డం నానాజీ, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### భీమిలి అర్బన్ మండలం 3, 4 డివిజన్లలో

# బీజేపీ విస్తారక్ యోజన కార్యక్రమం



భీమునిపట్నం : భారతీయ జనతాపార్టీ పిలుపుమేరకు శని వారం ఆదివారం భీమిలి అర్బన్ మండలం 3, 4, డివిజన్లలో జరుగుతున్నటువంటి విస్తారక్ యోజన కార్యక్రమంలో విస్తారక్ జిల్లా ప్రధానకార్యదర్శి దామోదర్ యాదవ్ సందర్శించి పరిస్థితులను తెలుసుకొని పలు సమస్యలను గుర్తించినట్లు మూడో డివిజన్ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత తెలియ జేశారు. ఆయన పర్యటనలో భాగంగా భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను, బోయవీది సమీపంలో సముద్రం అలలు తాకిడికి కొట్టుకుపోయిన ప్రొటెక్షన్ వాలును, నాలుగో డివిజన్ నేర్లవలస కోలనీలో స్థానికంగా ఉన్నటువంటి మురికి కాలువ త్రాగునీరు సమస్యను, స్థానిక పి హెచ్ సి లో వేక్సనేషన్ సెంటర్లో వేక్సనేషన్ జరుగుతున్న ప్రక్రియను, అడిగి తెలుసుకోని, పలు సమస్యలను గుర్తించి జిల్లా పార్టీ దృష్టికి తీసుకెళ్తామన్నారు, ఈ విస్తారక్ పర్యటనలో జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, నాలుగో డివిజన్ అధ్యక్షుడు బత్తిన వెంకటరమణ, మూడు నాలుగు డివిజన్ల ప్రధానకార్యర్శులు బూర అశోక్ కుమార్, సారిక సన్యాసిరావు, మూడో డివిజన్ కార్యదర్శి తీగల ప్రభాకర్ రావు, మూడో డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి అవనాపు రమణమ్మ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చెన్నా రాము, ఒబిసి మోర్చా అధ్యక్షులు రాంభుక్త రాము, కిసాన్ మోర్చా అధ్యక్షులు నల్లి సత్యం, కార్యవర్గ సభ్యులు మద్దిల పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

### రాఖీ పండుగ నాడు

### రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు : జగన్మోహన్ రెడ్డి ఆస్వాదిస్తూ అన్నా చెల్లెలు ఎప్పుడు ఇలాగే కలిసి ఉండాలని రాఖీ పండుగా చేసుకుంటామని చెప్పారు నూరేళ్లు చల్లగా ఉండాలని సుఖ సంతోషాలతో హాయిగా ఉండాలని...

ఉన్నతమైన పదవులను చెయ్యాలని ప్రజలకు ఎల్లప్పుడు కష్టసుఖాల్లో తోడుగా ఉండాలని మనసారా ఒక అన్న గా దీవించారు.

### హెచ్ఎస్ఎస్ విభాగాధిపతిగా నాగ హనుమాన్



ఆంధ్ర విశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల హ్యూమానిటీస్-సోషల్ సైన్స్ విభాగాధిపతిగా డాక్టర్ ఎన్.నాగ హనుమాన్ నియమితులయ్యారు. శనివారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో నాగ హనుమాన్‌కు నియామక ఉత్తర్వులు అందజేసి అభినందించారు. నాగ హనుమాన్ గతంలో ప్రతిష్టాత్మకమైన యూజీసీ రామన్ పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్‌ను పొందారు.

## చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ మొక్కలు నాటే కార్యక్రమం



భీమునిపట్నం : పద్మ విభూషణ్ గ్రహీత డాక్టర్ కొణిదెల చిరంజీవి (మెగాస్టార్) పుట్టినరోజు సందర్భంగా అఖిలభారత చిరంజీవి యువత రవణం స్వామి నాయుడు పిలుపుమేరకు మెగా అభిమానుల సంఘాల గౌరవ అధ్యక్షులు మరియు చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ (భీమిలి టౌన్ )చిల్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చిల్లపేట ఎస్ ఎన్ జే బి అర్ సి ఎం స్కూల్ లో మొక్కలు నాటే కార్య క్రమము నిర్వహించారు. ఈ క్రమంలో చిరంజీవి అభిమానులు చిల్ల భాస్కర్ రెడ్డి , నికిత మహేష్, కదిరి జగనాథ్, హెచ్చర్ల హరి, డేక్కతి శ్రీనివాస్ రెడ్డి, చిల్ల సూరిబాబు, గాలి ఈశ్వర్ రావు, మరగడ త్రినాథ్ రెడ్డి, చిల్ల సూరినరసయ్య రెడ్డి, రౌత్ రాము, నేదురి శ్రీనివాస్ రెడ్డి, మునకాల ఆదినారాయణ రెడ్డి, చిల్ల అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఆఫ్ఘనిస్తాన్‌లో చరిత్ర పునరావృతమైంది

ఆఫ్ఘనిస్తాన్‌లో చరిత్ర పునరావృతమైంది. ఇరవై ఏళ్ల క్రితం ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా, దాని మిత్రపక్షాలు దండెత్తడంతో పదవీచ్యుతులైన తాలిబాన్లు కాబూల్‌ను తిరిగి వశపరచుకున్న రోజు ఇది. తాలిబాన్లు తిరిగి అధికారం చేపట్టడంపై అంతర్జాతీయ సమాజంలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇతర పశ్చిమ దేశాలు తీసుకున్న వైఖరికి, రష్యా, చైనా తీసుకున్న వైఖరికి మధ్య తేడా ఉంది. అమెరికాతో వ్యూహాత్మక పొత్తులో భాగస్వామిగా ఉన్న భారత్ ఎటూ తేల్చుకోలేని అయోమయంలో ఉన్నది. కాబూల్ ఆకస్మిక పతనం ఊహించిందేనని, ఆఫ్ఘన్ నుంచి అమెరికా వెనక్కి తగ్గడం అనివార్యమని రష్యా, చైనాతో సహా పలు అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానించారు. రెండు లక్షల కోట్ల డాలర్లు తగలేసి, 2,400 మంది అమెరికన్ సైనికులను బలిపెట్టి, లక్ష మందికి పైగా అమాయక పౌరుల ప్రాణాలను తోడేసి, వేలాది మందిని క్షతగాత్రులను చేసి, లక్షలాది మంది శరణార్థులను గావించిన ఈ సుదీర్ఘ యుద్ధం ద్వారా అమెరికా సాధించిందేమిటి? సెప్టెంబరు దాడుల అనంతరం 'ఉగ్రవాదంపై యుద్ధం' పేరుతో ఆఫ్ఘనిస్తాన్‌పై యుద్ధానికి తెగబడిన అమెరికా ఈ ఇరవై ఏళ్లలో ఎన్ని టన్నుల బాంబులు కురిపించిందో, ఎంత మందిని నిర్బంధ శిబిరాల్లో పెట్టి చిత్ర హింసలు పెట్టిందో లెక్కలేదు. ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా యుద్ధం వల్ల ఈ కాలంలో హోమ్‌లాండ్‌పై అంతర్జాతీయ ఉగ్రవాదం నుంచి ప్రమాదాన్ని నివారించగలిగామని బైడెన్ అనడం మునుపటి అమెరికా పాలకులు చెప్పినవన్నీ అబద్ధాలని అంగీకరించినట్లే కదా !

తాలిబాన్లను పెంచి పోషించింది అమెరికానే. 1978-90 మధ్య సోవియట్ దన్నుతో ప్రగతిశీల ప్రభుత్వాలు భూస్వామ్య వ్యవస్థపై పోరాడి ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణానికి కృషి చేశాయి. వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన ఈ ప్రాంతం సోషలిస్టు శిబిరం వైపు మొగ్గు చూపడాన్ని సహించలేని అమెరికా, ఇస్లామిక్ ఉగ్రవాదానికి ఊపిరులూదింది. ఆనాటి రీగన్ ప్రభుత్వం సోవియట్ యూనియన్ దళాలకు వ్యతిరేకంగా ప్రాంతీయంగా జలాలుద్దీన్ హఖాని నేతృత్వంలో ట్రైబల్ ఆర్మీని ప్రారంభించింది. మతపరమైన తీవ్రవాద సంస్థ తాలిబన్‌ను పాకిస్తాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ తోడ్పాటుతో ఏర్పాటు చేసింది. వీటికి ఆయుధాలు, డాలర్ల మూటలు ఇచ్చి ప్రోత్సహించింది. 1996లో ఆఫ్ఘన్ అధ్యక్షుడు నజీబుల్లాను ఉరి తీసి, కాబూల్ నడిబొడ్డున దీప స్తంభానికి తలకిందులుగా వేలాడదీసి తాలిబాన్లు వికటాట్టహాసం చేస్తే అమెరికా సంబరపడింది. 1996-2001 మధ్య తాలిబాన్లు సాగించిన పాలన ఆఫ్ఘనిస్తాన్ ప్రజలను తీవ్ర కడగండ్ల పాల్జేసింది. పదేళ్ల పైబడిన బాలికలు స్కూలుకు వెళ్లడానికి వీల్లేదన్నారు. మహిళలు బురఖా ధరించాలన్న నిబంధన పెట్టారు. అన్ని రంగాల్లోను మహిళలను తక్కువ చేసి చూసే సంస్కృతిని రుద్దారు. మధ్య యుగాల నాటి ఆటవిక సంస్కృతిని తీసుకొచ్చే యత్నం చేశారు. అందుకే తాలిబాన్లు అధికారం చేజిక్కించుకోగానే చాలామంది భయంతో విమానాశ్రయాలకు పరుగులు తీయడం, విమానాశ్రయంలో తొక్కిసలాట, కాల్పులు వంటి భయానక పరిస్థితికి ఇదే కారణం.

తాలిబాన్లు ఇప్పుడు ఎటువంటి విధానం అనుసరిస్తారనేది వేచి చూడాలి. కొత్త ప్రభుత్వంలో మహిళల ప్రాతినిధ్యం గురించి చేసిన ప్రతిపాదన ఆహ్వానించదగినదే. కానీ, విద్య, పౌరుల హక్కులు, మహిళా సాధికారత, ప్రజాస్వామిక విలువలు, విదేశాంగ విధానం ఎలా ఉంటుందనేది వేచి చూడాలి. ఆఫ్ఘనిస్తాన్ పరిణామాల పట్ల మోడీ ప్రభుత్వం స్వతంత్రంగా వ్యవహరించడానికి బదులు అమెరికాకు అనుగుణంగా నడుచుకుంటోంది. ఇది భారత ప్రయోజనాలకు తీవ్ర చేటు తెస్తుంది. తాలిబాన్లతో రష్యా, చైనా, పాకిస్తాన్ దేశాలు దౌత్య పరమైన చర్చల ద్వారా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. భారత్ ఆలస్యంగా మేల్కొంది. తాలిబాన్లతో చర్చలకు విదేశాంగ మంత్రి జైశంకర్ చివరిలో కొంత యత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆఫ్ఘనిస్తాన్ లోని భారతీయులనందరిని సురక్షితంగా వెనక్కి రప్పించేందుకు ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలి. ఇందులో హిందువులు, సిక్కులను తీసుకురావడానికి మొదటి ప్రాధాన్యతనిస్తామని ప్రభుత్వం చెప్పినట్లుగా వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మతం పేరుతో వివక్ష చూపడం ఎంతమాత్రం సరికాదు.

## 'జగనన్న పాల వెల్లువ' కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి



విశాఖపట్నం : జిల్లాలో ఈ నెలలో ప్రారంభమయ్యే "జగనన్న పాల వెల్లువ" కార్యక్రమాన్ని చిత్త శుద్ధితో అమలు చేయాలని పథకం ప్రత్యేకాధికారి అహమ్మద్ బాబు తెలియజేశారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పాల ఉత్పత్తుదారులు అందరు పాలను లాభదాయకమైన ధరకే అమ్ముకునే విధంగా ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నదని, ఇప్పటికే కడప, చిత్తూరు, ప్రకాశం, వెస్ట్ గోదావరి, గుంటూరు జిల్లాలలో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. నెలాఖరు నాటికి విశాఖపట్నం జిల్లాలో ప్రారంభం అవుతున్నదని తెలిపారు. ఈ పథకం జిల్లాలోని 236 గ్రామాలలో అమలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ ఈ పథకాన్ని చిత్త శుద్ధితో అమలు చేయాలని, పాల ఉత్పత్తిదారులందరూ ఈ పథకంలో చేరేలా వారికి అవగాహన కల్పించాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎం.వేణుగోపాల రెడ్డి, పి.అరుణ్ బాబు, ఆర్.డి.ఓ. పెంచల కిషోర్, డి.ఆర్.డి.ఎ. పిడి విశ్వేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జెడి రామకృష్ణ, జిల్లాలో ఎం.పి.డి.ఓ.లు, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దానం యూత్ క్లబ్ సేవలు భేష్

### -రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు



గాజువాక : బొరివంక కేంద్రంగా నడుస్తున్న ఉద్దానం యూత్ క్లబ్ సేవలు భేష్ అని రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్ని ఏళ్లుగా నిర్వహిస్తున్న అసిరి పోలమ్మ అమృత కలశం పథకం లో భాగంగా శనివారం కవిటి మండలం సూరిపుట్టుగ గ్రామానికి చెందిన కర్రి శారద నిరుపేద కుటుంబానికి అన్ని రకాల నిత్యావసర సరుకులను రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ రామారావు రావు చేతుల మీదుగా పంపిణీ చేసిసారు. ఈ సందర్భంగా రామారావు 2000 రూపాయలు సొంత నిధులను ఆమె కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ఉపాధ్యక్షులు మద్దిలి కేశవరావు మాట్లాడుతూ తమ క్లబ్ కు చెందిన గొరకల పూర్ణ చందర్,భారతి దంపతుల కుమార్తె అన్విష జన్మదినం సందర్భంగా వారి ఆర్థిక సహకారం ఈ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి నెల తమ క్లబ్ ఆధ్వర్యంలో ఎంతో కొంత మంది నిరుపేద కుటుంబాలకు సరుకులు పంపిణీ చేపట్టడం జరుగుతుందని అన్నారు. కొత్తపుట్టుగ గ్రామానికి రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి సరుకులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బల్ల జానకిరావు,మద్దిలి కేశవరావు, సూరి పుట్టుగ గ్రామ పెద్దలు,ఉద్దానం యూత్ క్లబ్ సభ్యులు మోహన్ , మద్దిల కాళీ,డొంబురు,కాళీ, పాల్గొన్నారు.

## ఐ.ఐ.హెచ్.టి ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

### - ఐ.ఐ.హెచ్.టి ప్రిన్సిపాల్ ఎ.మురళీకృష్ణ

శ్రీకాకుళం: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హేండ్లూమ్ టెక్నాలజీ నందు డిప్లమో కోర్సులలో ప్రవేశాల కొరకు దరఖాస్తులను కోరుతున్నట్లు శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ అదనపు సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ ఎ.మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీచేసారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటగిరిలో గల శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు డిప్లమో కోర్సులలో ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ 6వ తేదీలోగా తమ కార్యాలయానికి సమర్పించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు గాను ఆంధ్రప్రదేశ్ లోని వెంకటగిరి నందు గల శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో 53 సీట్లు కేటాయించినట్లు చెప్పారు. తమిళనాడులోని సేలం నందు 11 సీట్లు, కర్ణాటకలోని గడగ్ నందు 4 సీట్లు, ఒడిషాలోని బర్గర్ వందు తెలంగాణ రాష్ట్ర అభ్యర్థులకు మాత్రమే కేటాయించబడిన 9 సీట్లు వెరశి 77 సీట్లు కేటాయించినట్లు చెప్పారు. హ్యాండ్లూమ్ టెక్నాలజీ డిప్లమో కోర్సు 3 సం.లు ఉంటుందని, 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు ఇందుకు అర్హులని ఆయన తెలిపారు. బి.సి మరియు జనరల్ కేటగిరీల అభ్యర్థుల వయస్సు 2021 జూలై 1 నాటికి 15 నుండి 23 ఏళ్లలోపు ఉండాలని, షెడ్యూల్డు కులాలు మరియు తెగలు వారికి 25 ఏళ్ల వరకు అనుమతించడం జరుగుతుందని చెప్పారు. ఇతర వివరాలు మరియు దరఖాస్తు పొందుట కొరకు www.iihtvgr.com వెబ్ సైట్ ద్వారా లేదా 93999 36782, 98661 69908, 90102 43054 మొబైల్ నెంబర్లకు సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## నూతన పాఠ్యపుస్తకాలు పై అవగాహన శిక్షణా కార్యక్రమం



అనంతగిరి : నూతన పాఠ్య పుస్తకాలపై అవగాహనశిక్షణా కార్య క్రమం పెద్దబిడ్డ పాఠశాల కాంప్లెక్స్ లో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు ఆధ్వర్యంలో లో సీఆర్‌పి జోగి రవి శామ్యూల్ శిక్షణా కార్యక్రమం చేయడమైనది. శిక్షణా కార్యక్రమం నకు కాంప్లెక్స్ పరిధిలో గల ఉపాధ్యాయులు పి.దేముడు, పి.వి.రమణ, బి.సింహాచలం, కె.ప్రకాష్, కె.రామారావు, బాలరాజు, జె.సత్యనారాయణ, లక్ష్మణరావు, సింహాచలం, సుబ్రహ్మణ్యం నాయుడు, మహిళా ఉపాధ్యాయనిలు జె.లక్ష్మణమ్మ, దమయంతి తదితరులు శిక్షణ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు.

## పంచాంగం

| మాసం : శ్రావణ ; తిథి : పూర్ణిమ సా.5.17; ధనిష్ఠ రా.8.28; వ.తె.3.41ల 5.17 | ఆదివారం 22-08-2021 |
|---|---|

**మేషం** : నిరుద్యోగులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. వ్యాపారాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. సాంఘిక, సేవా కార్యాక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తారు. ఉద్యోగుల శ్రమకు, నైపుణ్యతకు అధికారుల నుండి ప్రశంసలు లభిస్తాయి.

**వృషభం** : ట్రాన్స్‌పోర్ట్, ఆటోమొబైల్, మెకానికల్ రంగాల వారికి మిశ్రమ ఫలితం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలచోన అవసరం. ప్రయాణాలలో మెళకువ అవసరం. ఫైనాన్సు రంగమందు ఉన్నవారికి చాలా యోగం. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. మొండి బాకీలు కూడా వసూలు అగును. ప్రేమ వ్యవహారములు పరిష్కారమగును. నిరుద్యోగులకు మంచి జరుగును.

**మిథునం** : ఇతరుల కారణంగా మీ కార్యక్రమాలు వాయిదా పడటంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. విద్యార్థు లకు ఏకాగ్రత చాలా అవసరమని గమనించండి. నూతన పరిచయాలు ఏర్పడు తాయి. మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు.

**కర్కాటకం** : స్థిరచరాస్తుల విషయంలో ముఖ్యుల మధ్య విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది, మార్కెటింగ్, ప్రైవేటు సంస్థలలోని వారు అధిక శ్రమ, ఒత్తిడికి గురవుతారు. చేపట్టిన పనులలో కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తి కానరాగలదు.

**సింహం** : గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. ఊహించని ఖర్చులు, ఇతరత్రా చెల్లింపులు వల్ల చికాకులు తప్పవు. నిరుద్యోగులకు మధ్య వర్తుల పట్ల అప్రమత్త అవసరం. ప్రత్యర్థులు మిత్రులుగా మారి సహాయం అందిస్తారు.దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయసమకారం లభిస్తుంది.

**కన్య** : స్త్రీలకు చుట్టు పక్కల వారితో సంబంధ బాంధవ్యాలు నెలకొంటాయి. భాగస్వామికుల మధ్య నూతన విషయాలు చర్చకు వస్తాయి. బ్యాంకు పనులు వాయిదాపడుతాయి.ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు.

**తుల** : విద్యార్థులకు తమ ధ్యేయం పట్ల ఆసక్తి, శ్రద్ధ పెరుగుతుంది. ప్రయోజనకరమైన విషయాలు చర్చించి సత్ఫలితాలు పొందుతారని చెప్పవచ్చు.

**వృశ్చికం** : ముఖ్యమైన వ్యవహారాలు గోప్యంగా ఉంచండి. స్త్రీలకు సన్నిహితుల నుండి అందిన ఆహ్వానాలు సంతృప్తినిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునఃప్రారంభించటానికి చేయు యత్నాలు కలిసివస్తాయి.

**ధనుస్సు** : వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. రావలసిన ధనం అనుకోకుండా చేతికందును. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. సాంఘిక, సేవా కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తారు.

**మకరం** : మాట్లాడలేని చోట మౌనం వహించటం మంచిది. ఉద్యోగస్తుల శ్రమకు, నైపుణ్య తకు అధికారుల నుండి ప్రశంసలు లభిస్తాయి. సొంత వ్యాపారాల పట్ల ఆసక్తి పెరుగుతుంది.

**కుంభం** : వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులను ఎదు ర్కుంటారు. స్త్రీలతో సంభాషించేటప్పుడు సంయమనం పాటించండి. విద్యార్థి నులకు ఏకాగ్రత లోపం వల్ల ఆందోళన తప్పదు.. స్థిరచరాస్తుల విషయంలో ముఖ్యుల మధ్య విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది, మార్కెటింగ్, ప్రైవేటు సంస్థలలోని వారు అధిక శ్రమ, ఒత్తిడికి గురవుతారు.

**మీనం** :ఉపాధ్యాయులకు ఒత్తిడి, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికమవుతాయి. గృహంలో మార్పులు, చేర్పులకై ప్రయత్నాలు ఫలిస్తాయి. భూ సంబంధ వ్యవహారము యందు మధ్య వర్తిత్వం జరిపి సమస్యలు పరిష్కారం చేయుదురు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు.

## రామాయణం: సీతాదేవి వ్యక్తిత్వం.. ప్రత్యేకత



### సంకీర్తన

క్షమ..దయ...ధైర్యం...వివేకం...ఆత్మాభిమానం కలబోసిన ఉదాత్తమైన స్త్రీ పాత్ర సీత'. సతీ లేనిదే రామాయణం లేదు. సీత లేకుండా రాముని జీవితాన్ని అసలు ఊహించలేము. కాబట్టే రామాయణ ఇతిహాసంలో ఆమె పాత్రపై ఎందరో మహానుభావాలు మరియు మేథావులు పరిశోధనలు కూడా చేశారు. సీతలోని సుగుణాలు నేటి మగువలకు ఎంతో ఆదర్శం. ఆమె చరితం ఓ స్ఫూర్తిదాయకమైన కథాసాగరం. రామా యణంలో ఏ ఘట్టం తీసుకున్నా సీత గుణగుణాలు ప్రతి ఒక్కరికీ ఎంతో ఆదర్శప్రాయంగా నిలుస్తాయి... ధర్మమూర్తి: సీత ఒక ఇల్లాలిగా తన భర్త బాధ్యతలో, కర్తవ్య దీక్షలో తను కూడా పాలుపంచుకొని ఆదర్శ గృహిణిగా మారిన మహాసాధ్వి సీతాదేవి'. రాముడు తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి అరణ్యావాసానికి వెళ్లినప్పుడు తన భర్త అడుగుజాడల్లో తనూ నడిచి, అతని కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి సిద్ధమైన ధర్మపత్నిగా తన ధర్మాన్ని నిర్వర్తించింది. దయాశీలి: పేదవారిని ఆదరించి అన్నం పెట్టాలన్న దయాగుణం గల స్త్రీమూర్తి సీత. అదే భావనతో తనింటికి మారువేషంలో బిక్షాటన వచ్చిన రావణుడికి లక్ష్మణరేఖ దాటి మరీ భిక్షం వేసిన దయామూర్తి ఆమె. తన రక్షణ కోసం పెట్టుకున్న నియమం కన్నా దానమే గొప్పదన్న నీతిని ఆమె ఈ సందర్భంలో వెల్లడిస్తున్నది. ధైర్యశాలి: పాతివ్రత్య నిరూపణ కోసం సీతను అగ్నిప్రవేశం చేయమని రాముడు అడిగినప్పుడు ధీరత్వంతో ఆ పనికి సిద్ధమైన ధైర్యశాలి సీత. రాముని మాటలు ఆమె గుండెను గాయపరిచినా సహనంతో భరించింది. తానే తప్పు చేయలేదన్న ఆమె ఆత్మవిశ్వాసం చివరికి నిందారోపణ చేసిన వారిని సైతం తలదించుకునేలా చేసింది. అభిమానవతి: సీతకు ఆత్మాభిమానం ఎక్కువ. చిత్రకూటానికి సీతారాములు వచ్చారని తెలిసి, ఆమె తండ్రి జనకుడు వారిని కలిసి వనవాసం పూర్తయ్యేదాకా మిథిలానగరానికి వచ్చి తనతో పాటు ఉండమని కోరినప్పుడు, ఆ మాటలను సున్నితంగా తిరస్కరించిన ఆత్మాభిమాని సీత. మెట్టినింటికొచ్చాక ఎన్ని విషమ పరిస్థితులెదురైనప్పటికీ తమే పరిష్కరించుకోవాలి గానీ, పుట్టింటి వారిని ఇబ్బంది పెట్టకూడదన్న అభిమానవతి సీత. జంతు ప్రేమికురాలు: ప్రకృతి మీద, పశుపక్ష్యాదుల మీద ఎనలేని ప్రేమ కలిగిన స్త్రీమూర్తి సీత. అదే ప్రేమతో అందమైన జింకను తన కోసం తీసుకురమ్మని భర్తను అభ్యర్థిస్తుంది సీత. వివేకవంతురాలు: రావణాసురుడు తనను అపహరించి తీసుకెళ్లిపోతున్నప్పుడు, రాముడికి తన ఆనవాళ్లు చిక్కడం కోసం బంగారునగలను నేల మీద జారవిడిచిన వివేకవంతురాలు సీత. ప్రేమమూర్తి: సీతకు రామునిపై ఎంతటి ప్రేమానురాగాలంటే..ఆ ప్రేమలో తనను తానే మైమరిచిపోయేది. రావణుడి చెరలో బందీగా ఉండి కూడా నిత్యం శ్రీరామనామస్మరణ చేస్తూ అనుక్షణం పతి క్షేమాన్ని కోరేది. చైతన్యశీలి: సీత ఎంత చైతన్యశీలి అంటే అపాయంలో కూడా భయంతో ఆమె శత్రువులకు లొంగలేదు. రావణుడు సీతను బెదిరించి, తన వశం కావాలని ఆదేశించినప్పుడు, ఒక గడ్డిపరకను అడ్డంగా పెట్టుకొని నువ్వు నాకు దీనితో సమానం అని చెప్పకనే చెప్పి అతని ధర్మహీనతను ప్రశ్నించిన ప్రజావంతురాలామె.

క్షమాగుణం: రాక్షస సంహారం తర్వాత సీతను అశోకవనం నుంచి విడిపించి తీసుకువెళ్తున్న సమయంలో, తను బందీగా ఉన్నప్పుడు ఆ వనంలో తనను మాటలతో హింసించిన రాక్షసులకు ఏ కీడు తలపెట్టవద్దని, వారు స్వామిభక్తితో తమ బాధ్యతను మాత్రమే నిర్వర్తించారని హనుమంతునితో చెప్పిన క్షమాగుణం సీత సొంతం.

ఆదర్శమూర్తి: అడవిలో ఆశ్రమవాసిగా కాలం గడుపుతూ కూడా తన కుమారులను ప్రయోజకుల్ని చేయాలని ఎల్లవేళలా తపిస్తూ, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడం ఆమె ఉత్తమ పెంపకానికి నిదర్శనం.

# అంకిత భావంతో చదువుకుంటే అద్భుతాలు సాధించవచ్చు

## - పేదరికం సివిల్స్ సాధనకు అడ్డుకాదు
## - విశాఖపట్నం జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు






విశాఖపట్నం : అంకిత భావంతో చదువుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని విశాఖపట్నం జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు పేర్కొన్నారు. నగరంలోని సంపత్ వినాయకుని గుడి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన తక్షశిల ఐఏఎస్ అకాడమినీ ఎస్పీ శనివారందయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ పేదరికం సివిల్స్ సాధనకు అడ్డుకాదని చెప్పారు. సమయపాలన, ఓర్పు, సమన్వయం, నేర్పు, విషయ నిపుణత, పట్టుదల ఉంటే సివిల్స్ లో అత్యుత్తమ ర్యాంకులు కైవశం చేసుకోవచ్చన్నారు. ఉత్తరాంధ్ర లో ఇటీవల కాలంలో సివిల్స్ లో మంచి ర్యాంకులు సాధిస్తున్నారని, ఇది శుభపరిణామం అన్నారు. ఇటీవల కాలంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను సివిల్స్ వైపు పంపించేందుకు ఎక్కువ మంది ముందుకు రావడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. అయితే సివిల్స్ సాధించాలంటే తెలివితేటలు ఒక్కటే సరిపోదని, విషయనిపుణత, టైమ్ మేనేజ్ మెంట్ ఎంతో ముఖ్యం అన్నారు. తక్షశిల ఐఏఎస్ అకాడమి భవిష్యత్ లో మరింత ప్రగతి సాధించాలని, అత్యుత్తమ సివిల్స్ ర్యాంకులు సాధించాలని ఎస్పీ కృష్ణారావు ఆకాంక్షిం చారు. తక్షశిల ఐఏఎస్ అకాడమి సిఇఓ డాక్టర్ బి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో తమ సంస్థ నెలకొల్పడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిన ఉత్తరాంధ్రలో ఎంతోమంది మేధావులు ఉన్నారన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, ఉత్తరాంధ్రలో ఎంతోమంది విద్యార్థులు అత్యుత్తమ మేధోసంపత్తిని కలిగి ఉన్నారన్నారు.

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలనుంచి సివిల్స్ సాధన కోసం లేనిపోని ఖర్చులుభారం పెడుతూ ఢిల్లీ వరకు వెళుతున్నా రని, తమ సంస్థ స్థాపన ద్వారా పేద విద్యార్థులకు ఈ వ్యయభారం తగ్గుతుందన్నారు. ఇంటర్మీడియట్ స్థాయినుంచే సివిల్స్ పై విద్యార్థులకు తమ సంస్థ ద్వారా అవగాహన, ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నట్టు చెప్పారు. ఇంటర్, డిగ్రీ ఇంటిగ్రేటెడ్ కోర్సులను నిపుణులైన అధ్యాపకులతో ప్రత్యేక బోధన సాగిస్తున్నామన్నారు. ముఖ్యంగా ఒత్తిడి లేని చదువులకు తమ సంస్థ తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేద విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక శిక్షణ, వసతి సదుపాయాలు తక్షశిల ఐఏఎస్ అకాడమి అందిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వి.ఉమామహేశ్వరరావు, ఆచార్య పి.హరిప్రకాష్, తక్షశిల ఐఏఎస్ అకాడమి విశాఖపట్నం బ్రాంచ్ నిర్వాహకులు జి. సాయిరాం, తల్లి దండ్రులు జి.రామకృష్ణ, సీతామహా లక్ష్మి, అజయ్, డాక్టర్ త్రినాధ్, సర్కిల్ ఇన్ స్పెక్టర్ కూన దుర్గాప్రసాదరావు, ప్రిన్సిపాల్ శారదాదేవి, డాక్టర్ హెచ్.లక్ష్మణరావు, ధనుర్భ, అనిత, నాయుడు,రామకృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### పాడేరు బీజేవైఎం ఆధ్వర్యంలో
## దివంగత బీజేపీ యువనేత లోకుల గాంధీకి ఘన నివాళి



పాడేరు : పాడేరు లో బీజేవైఎం ఆధ్వర్యంలో దివంగత బీజేపీ యువ నేత లోకుల గాంధీకి ఘన నివాళి అర్పిం చడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు మాట్లాడుతూ లోకుల గాంధీ మరణం బీజేపీ పార్టీ కీ తీరని లోటు అని, గిరిజన ప్రాంతం నుంచి ఐఐటీ మద్రాస్ లో పూర్తి చేసి, లక్షల్లో జీతం వస్తున్నప్పటికి, మన్య ప్రాంతానికి సేవచేయాలనే దృఢ శంకల్పం తో తోడు అనే స్వచ్చందా సేవ సమస్త ప్రారంభించి అనేక సేవకార్య క్రమాలు నిర్వహించారు అని అనం తరం ప్రత్యక్ష రాజకీయ ల్లో చేరి రాజకీయాల్లో తనదైనా ముద్ర వేశారు రెండు పర్యాయలు పాడేరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసారని తెలిపారు, గిరిజన ప్రాంతం నుంచి మొదటి సారిగా జాతీయ పార్టీ బీజేపీ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమితులు అయి రాష్ట్రం లో బీజేపీ బలోపేతానికి విశేసా కృషి చేసారని తెలిపారు.అంతేకాక జాతీయ కాపీ బోర్డు సభ్యులు గా కూడ పనిచేసారన్నారు ఈ కార్యక్రమం లో పూజారి కళ్యాణ్, పాతుని రామక్రిష్ణ పాత్రుడు, సంతోష్, సిద్ధూ, బిందాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకులగాంధీ డెంగ్యూ ఫీవర్‌తో అకాల మరణం

- భారీ జనసందోహం మధ్య అంత్యక్రియలు పూర్తి - హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు సోము వీర్రాజు



లోకుల గాంధీ పార్థీవ దేహం



- లోకులగాంధీ మృతదేహాన్ని సందర్శించేందుకు వచ్చిన సోము వీర్రాజు

కొయ్యూరు : బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకులగాంధీ డెంగ్యూ ఫీవర్‌తో శుక్రవారం రాత్రి కేజిహెచ్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో రాత్రి 12.33 గంటలకు మరణించారు. ఉన్నత విద్యావంతుడు మొట్టమొదటి గిరిజన ఐఐటి మద్రాసులో చదివిన ఆయన గుజరాత్‌లో ఐపిపిఎల్ కంపెనీలో ఏడేళ్లు పని చేశారు. అదే రాష్ట్రంలో ఎల్‌అండ్‌టి కంపెనీలో సహాయ కన్సల్టెంట్‌గా మూడేళ్లు పని చేశారు. తర్వాత కువైట్, సౌదీ అరేబియా దేశాలకు చెందిన ఆయిల్, గ్యాస్ సెక్టార్ జాయింట్ ఆపరేషన్ కంపెనీలో లీడ్ ఇంజనీర్‌గా పని చేశారు. నెలకు 5లక్షలకు పైగా జీతం అందుకుంటున్న గాంధీ సొంత ప్రాంతంలో సేవ చేయాలనే ఆశయంతో స్నేహితులతో కలసి కువైట్ నుండి మూడు నాలుగు నెలలకొకసారి వచ్చి సేవా కార్యక్రమాలు చేసి వెళుతుండేవారు.

ఈ క్రమంలో 2013వ సంవత్సరంలో టిడిపి నుండి పాడేరు శాసనసభ టిక్కెట్టుతో పోటీ చేయాలని భావించగా పొత్తులో భాగంగా బిజెపి నుండి 2014లో, 2019లో పాడేరు అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. అప్పటి నుండి గిరిజన ప్రాంత సమస్యలు బయట ప్రపంచానికి వెలికితీసేవారు. ఈ క్రమంలోనే బిజెపి పార్టీ గాంధీ పనితీరుకు మెచ్చి రెండు సార్లు గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి, 2016లో కేంద్ర కాఫీ బోర్డు మెంబర్, ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవులలో కొనసాగుతున్నారు. లోకుల కన్నాలు, పుష్పవతి దంపతులకు 1975 జులై 1న మూడవ సంతానం గాంధీ. అన్నయ్యలు కిరణ్(టీచర్), యాదగిరీశ్వరరావు (నాతవరం ఎంపిడిఒ), తమ్ముడు రమేష్(పశువైద్యులు). తండ్రి లోకుల కన్నాలు 1978లో ఐ కాంగ్రెస్ నుండి చింతపల్లి శాసనసభకు పోటీ చేసి ఓడిపోయారు.

లోకులగాంధీ పార్ధవదేహాన్ని బిజెపి కేంద్ర కార్యదర్శి సునీల్ దియోదర్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజు, ఎమ్మెల్సీ మాధవ్, విశాఖ నార్త్ మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, అరకు పార్లమెంట్ కార్యదర్శి కురచా ఉమామహేశ్వరరావు, కొయ్యూరు మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉధృతంగా సర్పానది

మాకవరపాలెం : కురుస్తున్న వర్షాలకు సర్పానది ఉదృతంగా ప్రవహిస్తుంది. మండలంలో గురు, శుక్రవారాల్లో గంటల పాటు భారీ వర్షాలు పడటంతో చెరువులు, గెడ్డలు నీటితో నిండి పోయాయి. గిడుతూరు సమీపంలోని.....

వరహానది, కొండల అగ్రహారం వద్ద ఉన్న సర్పానదిలో వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తోంది. వర్షాలు లేకపోవడం, వరినారుమడులు ఎండిపోయే స్థితికి చేరడంతో ఆందోళన చెందిన రైతులకు ఈ రెండు రోజులు....

కురిసిన భారీ వర్షం ఊరటనిచ్చింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు.

## 38వవార్డులో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమము




విశాఖపట్నం : 38వవార్డు లో నిత్యావసర సరుకుల కిట్స్ పంపిణీ కార్యక్రమము పారిశుధ్య కార్మికులు మరియు పేదలకు, దినవారి కార్మికు లకు గోడి విజయలక్ష్మి, కార్పొరేటర్ 38వ వార్డ్, శ్యామా మాధవ దాస అక్షయ పాత్ర ఫౌండే షన్ మెంబర్ మరియు గోడి నరసింహాచారి ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో అక్షయ పాత్ర ఫౌండేషన్ సేవలను గోడి విజయలక్ష్మి ప్రసంశించారు. ఈ కార్యక్రమము ద్వారా 175 మంది పారిశుధ్య కార్మికులు, దినవారి కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణి చేయడం జరిగింది. అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యములో జున్ 28 వ తేదీ నుంచి నిత్యావసర సరుకుల కిట్స్ పంపిణి కార్యక్రమము విశాఖ మహానగరంలో పేదలకు, రోజూవారి కూలీలు, పారిశుధ్య కార్మికులు, సచివాలయం వాలంటీర్స్ కు నగరములో కష్టకాలంలో తమవంతు సాయ ముగా దాతల సహకారముతో పంపిణి చేయడం జరుగుతుంది.

నేటితో విశాఖమహానగరములో వివిధ ప్రదేశాలలో 19,500 నిత్యావసర సరుకుల కిట్స్ పంపిణి చేయడం జరిగింది.

**నిత్యావసర సరుకుల కిట్ లో ఉండు సరుకులు**

**1. బియ్యము 5 కేజీలు; 2.కందిపప్పు 1.5 కేజీలు; 3.పంచదార 1 కేజీ; 4. గోధుమపిండి 1 కేజీ; 5.కొమ్ము శనగలు 1 కేజీ; 6.పసుపు 200 గ్రాములు; 7.సాంబార్ పొడి 200 గ్రాములు; 8.వంటనూనె 1 లీటర్**

దాతలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8184887108, 9010611108. కోవిడ్ వ్యాప్తి జరుగుతున్న ఈ తరుణములు భోజనము అవసరము వున్నా వారి కొరకు అక్షయ పాత్ర వారు మేము వున్నాము అని నగరములో 25 భోజన పంపిణి కేంద్రా లను ప్రారంభిచడం జరిగింది. ఈ కేంద్రాలద్వారా 12 వ తేదీ ఏప్రిల్ నుంచి ఈ రోజు వరకు 8 లక్షల పైచిలుకు భోజన ములు పంపిణి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమమును దాతల సహకారముతో ఆగస్టు 30, 2021 వరకు కొనసాగిచడం జరుగు తుంది. ఈ కార్యక్రము కొరకు సహకరించిన దాతలకు మరియు పంపిణి కార్యక్రమములో సహాయ సహకారములు అందిం చుచున్న జీవీఎంసీ అధికారులకు డాక్టర్ నిష్కించిన భక్తదాస ప్రెసిడెంట్ అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు ధన్యవాదములు తెలిపారు.

### సత్యదేవుడ్ని దర్శించుకున్న
## శ్రావణ్, స్పందన దంపతులు



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని శనివారం నూతన వధూవరులు అయిన ప్రియాంక స్పందన,శ్రావణ్ కుమార్ దంపతులు శ్రీ స్వామివారి వ్రతమాచరించి, శ్రీ స్వామివార్ని దర్శించారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వా దములు అందజేశారు.

ఈ కార్యక్రమంలో....

బత్తుల రామకృష్ణ,శ్రీదేవి దంపతులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక పేదలు పాలిట గొప్ప వరం

### తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను



పరవాడ : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అమలు చేస్తున్న జగనన్న విద్యాకానుక పథకం నిరుపేదలు పాలిట గొప్పవరమనీ తిక్కవానిపాలెం మొట్టమొదటి సర్పంచ్ చేపలు మసేను అన్నారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిన ఘనత కూడా ఎపి సీఎం జగనన్నకే దక్కుతుంది అన్నారు.మనబడి నాడుబినేడు ద్వారా, రెండవ విడత జగనన్న విద్యా కానుక పథకం కార్యక్రమంలో భాగంగా ప్రియతమ పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదేశాలు మేరకు పరవాడ మండలం తిక్కవానిపాలెం గ్రామ పంచాయితీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లు ను విద్యార్థిని విద్యార్థులకు తిక్కవానిపాలెం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ చేపల మసేను శనివారము అందజేసారు,ఈ సందర్భంగా సర్పంచ్ చేపల మసేను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పరితపిస్తున్నారనీ మన బడి నాడు-నేడు ద్వారా, ఈ రెండు సంవత్సరాలలో ఒక్క విద్యా కానుక పథకానికే దాదాపు రూ. 1,380 కోట్లను ఖర్చు చేశారని ప్రభుత్వ బడులంటేనే ప్రజలు భయపడిన పరిస్థితుల నుండి నేడు ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కొరత అనే దిశగా తీర్చిదిద్దిన సీఎం జగనన్న ప్రభుత్వం మని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పి.జ్యోతి పాఠశాల ప్రధానో పాధ్యాయ రాలు, సి.ఎచ్.శాంతి గ్రేస్ ఉపాధ్యాయ రాలు,సురాడ ఎర్రయ్య,మేరిగ చిన్నా,దూడ సోమే శ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్,దూడ నూకాలు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వ్యాధులు సంక్రమించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి : రవీంద్ర మేడపాటి




విశాఖపట్నం : విశాఖలో లోపించిన స్వచ్ఛత గురించి భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ 2014 అక్టోబర్ 2 వ తారీఖున మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కు పిలుపునివ్వడం జరిగిందని, ఆరోజున వారే స్వయంగా చీపురు పట్టి స్వచ్ఛ భారత్ ను ప్రారంభించడంతో యావత్ భారతదేశం స్ఫూర్తి పొందిందని అన్నారు. ఆయన పిలుపునందుకుని కోట్లాదిమంది చీపుర్లు చేత బట్టి రోడ్లపైకి వచ్చి స్వచ్ఛభారత్ లో భాగం అయ్యారని, మన ప్రధాని కోరిన మేరకు వారానికి రెండు గంటల సమయాన్ని స్వచ్ఛ భారత్ కోసం ఎందరెందరో కేటాయించడం జరిగిందని, ఆ క్రమంలో మన విశాఖ ప్రజలు కూడా స్వచ్ఛందంగా స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజల ఉత్సాహాన్ని చూసి కార్పొరేషన్ అధికారులు మరియు సిబ్బంది కూడా ప్రజలతో మమేకమై పని చేయడం ద్వారా, అలాగే కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ నిధులను కేటాయించడం ద్వారా, విశాఖ నగరాన్ని స్మార్ట్ సిటీ గా ప్రకటించడం ద్వారా స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్స్ లో మనం మూడవ స్థానానికి చేరుకోగలిగామని అన్నారు. అయితే వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖ కార్పొరేషన్ లోని 72 డివిజన్లను 98 డివిజన్లుగా మార్పు చేశాక డివిజన్ స్థాయి శానిటరీ ఇన్స్పెక్టర్ లను పూర్తి స్థాయిలో నియమించకపోవడం, అదే స్థాయిలో సిబ్బంది కొరత కారణంగా విశాఖలో స్వచ్ఛత బాగా క్షీణించిందని అన్నారు. కార్పొరేషన్ నిధులను వాటి అవసరాలకు కాకుండా ఇతర కార్యక్రమాలకు మళ్ళించడం వలన అవసరమైన సిబ్బందిని నియమించు కోలేక పోవడమే కాకుండా ఉన్న సిబ్బందికి కూడా సరిగా జీతాలు చెల్లించలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. దానివలన చెత్తను సమయానికి డంపింగ్ యార్డుకు చేర్చడంలో జాప్యం జరుగుతుందని, అందువలన దోమలు మరియు ఇతర కీటకాలు భారీగా పెరిగి ప్రాణాంతక వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయి అని తెలిపారు.నానాటికీ క్షీణిస్తున్న ఈ పరిస్థితులపై దృష్టి పెట్టకుండా ప్రచారమే పరమావధిగా, కేంద్ర ప్రభుత్వ నిధుల మళ్లింపు జిమ్మిక్కులే లక్ష్యంగా "పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్"పేరిట కొత్త ప్రణాళికకు రూపకల్పన చేసి తమ పరిపాలన అసమర్ధతనుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం ఎంతో దురదృష్టకరమని రవీంద్ర అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రను విడనాడి వెంటనే పూర్తి స్థాయిలో శానిటరీ సిబ్బంది నియమించి, సకాలంలో చెత్తను తరలించే ఏర్పాట్లు చేస్తూ దోమలు మరియు ఇతర కీటకాలు అభివృద్ధి చెందకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వ్యాధులు సంక్రమించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, గ్రేటర్ విశాఖ అధికారులను ఈ సందర్భంగా కోరుతున్నామని అన్నారు. ఇటీవల కాలంలో డెంగ్యూ జ్వరాల బారినపడి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు కాబట్టి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి విశాఖ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి గ్రేటర్ విశాఖ అధికారులను కోరారు.



శ్రావణ మాసం సందర్భంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో శనివారం జరిగిన కుంకుమార్చన మరియు లక్ష్మీ హెూమంలో 23 మంది దాతలు పాల్గొనడం జరిగినది.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న సీఎం మేనల్లుడు అర్జున్‌రెడ్డి



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివార్ని శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి మేనల్లుడు అర్జున్ రెడ్డి శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవ స్థానం పిఆర్వో కొండల రావు స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా ఆలయ అదికారులు శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేశారు. దర్శనం అనంతరం ప్రత్తిపాడు నియోజక వర్గం ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ మర్యాద పూర్వ కంగా కలిసారు. ఈ కార్యక్రమంలో దేవ స్థానం ట్రస్ట్ బోర్డు నెంబర్ వాసిరెడ్డి. జమీలు, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న ఆర్థిక శాఖ కమిషనర్ హర్షవర్ధన్



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివార్ని ఆర్థిక శాఖ కమిషనర్ హర్షవర్ధన్ కుటుంబ సమేతంగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవస్థానం కార్యనిర్వ హణాధికారి వేంద్ర. త్రినాధరావు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండి తులు వేద ఆశీర్వచనం గావిం చగా దేవస్థానం ఈవో శ్రీ స్వామివారి ప్రసాదంను జాపికను అంద జేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మి షా, శంఖవరం ఎమ్మార్వో కె.సుబ్రహ్మణ్యం,ఆర్.ఐ.భాస్కర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సింహాద్రినాథునికి శ్రావణ పౌర్ణమినాడు చందన సమర్పణ కు చందనం సిద్ధం





సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి శ్రావణ పౌర్ణమి పురస్కరించుకుని 5కిలోల చందనం సిద్ధం చేశారు. ఈ చందనంలో సుగంధ ద్రవ్యాల సమ్మిశితం చేసిన చందనం నేడు సమ ర్పించనున్నారు.

## శిల్ల వంశీ కృష్ణ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



భీమునిపట్నం : జివియంసి భీమిలీ జోన్ రెండవ వార్డ్ వై సి పీ యువజన విభాగం నాయకుడు శిల్ల వంశీ కృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్సీపీ జీవీఎంసీ 2వ వార్డ్ ఇన్ ఛార్జ్ శిల్ల సరళా రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సాలువాళ్ళు తో సత్క రించి కేక్ కటింగ్ నిర్వహించారు.జీవీఎంసీ 2వ వార్డ్ ఇన్ ఛార్జ్ శిల్ల సరళా రాణి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ లో అనేక సేవలు అందించారని కొనియాడారు, భవిష్యత్ లో ఉన్నత పదవులు పొందాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్ ,సరగడ నాగి రెడ్డి, జగన్నాధ యల్లజి, పీతల వెంకటప్పరావు, తదితరులు పాల్గొన్నారు.

## మునిస్వామికి బెస్ట్ రీసెర్చర్ అవార్డు




ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం స్టాటస్టిక్స్ విభాగం సీనియర్ ఆచార్యులు బి.మునిస్వామికి బెస్ట్ రీసెర్చర్ అవార్డు లభించింది. ఐజెఐఇఎంఆర్ ఎల్స్‌వేర్ ఎస్ఎస్ఆర్ఎన్ రీసెర్చ్ అవార్డులు 2021లో భాగంగా మునిస్వామిని బెస్ట్ రీసెర్చర్ అవార్డుతో సత్కరించింది.

## ఉత్తమ పురస్కారాలు అందుకున్న వారికి ఘన సన్మానం





అనంతగిరి : అనంతగిరి మండలం, బొర్రా కాంప్లెక్స్ మరియు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయులు డి.కోటేశ్వర రావు, కొండిబ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామ్ ప్రసాద్‌కి మన బడి నాడు నేడు పాఠశాల అభివృద్ధిలో ఉత్తమ సేవకు గాను పాడేరు ఐటీడీఏ పీవో,సబ్ కలెక్టర్ గారి చేతులమీదుగా ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. దీనికి గాను కాంప్లెక్స్ సీనియర్ ఉపాధ్యాయులు సమ రెడ్డి. నగేష్‌లి, బి.ఎస్.ఎన్. పడాల్, సలుగు. దేముడు, ప్రసాద్,సీఆర్ పి,కిల్లో. సునీత, మహిళల ఉపాధ్యాయినిలు మాలతీ, లీలావతి, ఉపాధ్యాయులు నరాజి. మల్లేశ్వర రావు, డి.సన్యాసి రావు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛంతో సన్మానించడం జరిగింది.

## చినుకు పడితే బురదమయమే



అనంతగిరి : అనంతగిరి మండలం కొండిబా పంచాయతీ లింబగూడా గ్రామం ప్రజలు కనీస రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ములియగూడా నుంచి వయా కుమ్మరి వలస ,టోకురు, సిసముండ, వంటి గ్రామాలకు ప్రయాణం చేసే సుమారు రెండు కిలోమీటర్ల దూరం గల ఈ రోడ్డు చినుకు పడితే చాలు బురదమయం అయిపోతుంది. ఈ రోడ్డు గుండా వాహనాలు నడవడం దేవుడెరుగు మనుషుల నడకే చాలా కష్టతరంగా ఉంది. ప్రభుత్వాలు ఎన్ని మారినా గాని ఈ రోడ్డు పరిస్థితి మాత్రం అద్వనం గానే ఉంది. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు వస్తున్నారు ఈ దుస్థితిని చూస్తున్నారు. అయినా చెల్లించలేని పరిస్థితి గ్రామ సభలు లోని ఎన్ని సార్లు దరఖాస్తు పెట్టిన పట్టించుకోని వైనం పర్యాటక ప్రాంతమైన బొర్రా ప్రధాన రహదారి అను కుని ఉన్న ఈ రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే మిగతా మారు మూల ప్రాంతాలలో రోడ్డు పరిస్థితి ఏంటని లింబగుడా గ్రామ ప్రజలు వాపోతున్నారు.

దయచేసి అధికారులు ఈ విషయాన్ని గమనించి తమకు వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన అధికారులు

- ఇరువర్గాల మధ్య వాదులాట
- ఎట్టకేలకు సమసిన వివాదం
- రోడ్డు మధ్యలో నిర్మించిన గోడ తొలగింపు





దేవరాపల్లి : దేవరాపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాత ఎస్సీ కాలనీ బందెలదొడ్డి వద్ద గత కొన్ని నెలలుగా నలుగుతున్న వివాదాస్పద స్థలం జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారితో సహా తాసిల్దార్ఎం, ఎంపీడీవో శనివారం పరిశీలించారు. అధికారులు ఉండగానే ఇరువర్గాల మధ్య కొంత సేపు ఘర్షణ జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 1993లో ఇదే కాలనీలోని ఉల్లి దేముడు, ఉల్లి పరశురామ్, ఉల్లి గంగులు, ఉల్లి మాలిబాబు, సబ్బవరపు కొండలరావులకు ప్రభుత్వం ఇళ్ళు పట్టాలు ఇచ్చింది. వీరు ఇల్లు అనుకొని కొంత ఖాళీ స్థలం ఉండడంతో ఈ స్థలంలో రహదారి కావాలని అదే కాలనీకి చెందిన కొంత మంది అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ స్థలంలో రహదారిని నిర్మించడానికి వీల్లేదని మాకు ఉన్న ఖాళీ స్థలంలో గోడ నిర్మాణం చేస్తున్నామని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమే అదే కాలనీకి చెందిన రొప్పల కృపావతి మరికొంతమంది మరల జిల్లా కలెక్టర్ ఆశ్రయించడంతో ఈ స్థలాన్ని పరిశీలించి రహదారికి అడ్డంగా ఉన్న గోడ తొలగించడానికి అధికారులు చర్యలకు కలెక్టర్ ఆదేశించారు. దీంతో వివాదం ముదిరింది. శనివారం వివాదాస్పద స్థలాన్ని పరిశీలించడానికి వచ్చిన జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, మండల ప్రత్యేక అధికారి జి. మహాలక్ష్మి, తాసిల్దార్ జె. రమేష్ బాబు, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి తదితర అధికారులను వారు అడ్డుకున్నారు. కృపావతి ఇల్లు నిర్మాణం చేసి అక్రమంగా రెండున్నర అడుగులు ముందుకి ప్రభుత్వ స్థలంలోకి వచ్చిందని ఈ విషయమే సంబంధిత అధికారులకు గత నెల 14వ తేదీన ఫిర్యాదు చేస్తే ఇంతవరకు స్పందించలేదని, మాకున్న కొద్దిపాటి స్థలాన్ని రహదారుల కి ఎలా వాడుతారు అని అధికారులను ప్రశ్నించారు. సుమారు రెండున్నర గంటల పాటు అధికారులు, ఎస్ సి ల మధ్య వాగ్వాదం జరిగింది. గోడ తొలగించాలని అధికారులు ఎంత నచ్చజెప్పినా ఎస్సీలు భీష్మించుకు కూర్చున్నారు. ఇరు వర్గాలను కూర్చోబెట్టి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని మీకు అన్యాయం జరగదని అధికారులు హామీ ఇవ్వడంతో ఎట్టకేలకు వారు నిర్మించిన గోడను తొలగించారు. దీంతో అధికారులు వెనుదిరిగి వెళ్లారు. అనంతరం ఇరు వర్గాలను పిలిపించి వారి నుంచి స్టేట్మెంట్లను రికార్డ్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలో చోడవరం సీఐ మహమ్మద్, దేవరాపల్లి ఎస్ ఐ పి సింహాచలం ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అధికారుల వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగన్న వీఆర్వోలు బి. నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు ఉన్నారు.

## సెయింట్ ఆన్స్ కళాశాలలో 'ఓనం' వేడుకలు



ములగాడ : మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో ఓనం పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు అందంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. లెక్చరర్స్ కేరళసాంప్రదాయ దుస్తులు ధరించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ సంబరాలను ప్రారంభిస్తూ ఈ పండుగ ద్వారా ప్రకృతి పట్ల మనం మన కృతజ్ఞతలను తెలియ చేయగలమని అన్నారు. జాతీయ సేనా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిని ఇపియస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ- ఓనం ప్రజలందరికీ ఆరోగ్యాన్ని, సౌభాగ్యాన్ని తీసుకు రావాలని ఆకాంక్షించారు. కుల, మతాలకు అతీతంగా పండుగను అంత జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.అనసూయదేవి, వి.అంజనీ దేవి, సంధ్య, నదియ, సెయింటే ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానిస్, కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, కేరళకు చెందిన అధ్యాపకురాలు ధన్య, ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు, కేరళకు చెందిన సిస్టర్స్ పాల్గొన్నారు.

# శబ్ధ కాలుష్యం లేని ఆటోలు నడపాలి





శ్రీకాకుళం : శ్రీకాకుళం నగరంలో శబ్ద కాలుష్యాన్ని వెదజల్లుతూ లౌడ్ స్పీకర్లతో తిరుగుతున్న ఆటోలపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ట్రాఫిక్ డిఎస్పీ సి.హెచ్.జి వి.ప్రసాద్ ఆదేశాలు మేరకు నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వాహనాల్లో లౌడ్ స్పీకర్ లు ఏర్పాటు చేస్తూ శబ్ద కాలుష్యం కలిగిస్తున్న ఆటో డ్రైవర్లకు, ఇతర వాహనాల డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పలు ఆటోలకు అమర్చిన లౌడ్ స్పీకర్లను తొలగించారు. ట్రాఫిక్ యస్ ఐ లక్షణ రావు మాట్లాడుతూ పర్యావరణ హితాన్ని కోరుతూ శబ్ద కాలుష్యం చేసే ఆటోల పై చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖ వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తూ స్వచ్ఛ శ్రీకాకుళం సాధనలో క్రియాశీలక పాత్ర పోషిస్తోందన్నారు.

ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ కానిస్టేబుల్లు హేమచంద్ర , జనార్ధన్, హెూమ్ గార్డ్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# భూ కబ్జాలపై రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టాలి

*- 65 వ వార్డు జనసేన నేత రెయ్యి*



గాజువాక : జీవీఎంసీ 65 వ వార్డు అభివృద్ధిపై స్థానిక కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడికి చిత్తశుద్ధి వుంటే వార్డులో జరుగుతున్న భూకబ్జాలపై స్పందించి భూకబ్జాలకు పాల్పడుతున్న తన అనుచరవర్గంపై చర్యలు తీసుకోవాలని వార్డు జనసేన పార్టీ ముఖ్యనాయకురాలు రెయ్యి రత్న డిమాండ్ చేశారు. వార్డులో రోజురోజుకు పెరుగుతున్న భూకబ్జాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతూ శనివారం వార్డు జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెయ్యి రత్న మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ వార్డులో భూకబ్జాలు జోరందుకున్నాయన్నారు. వార్డు అభివృద్ధి జరిగి వారికీ మేలు జరుగుతుందని నమ్మిన ఈ వార్డు ప్రజలు వైసీపీ కి పట్టంకాట్టారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ కార్పొరేటర్ కి తెలియజేయకుండానే వారి అనుచరవర్గం భూకబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు?. ఐతే నిజంగా కార్పొరేటర్ కు తెలియకుండానే ఆ పార్టీ దిగువస్థాయి నాయకులు భూకబ్జాలకు పాల్పడుతున్నారా...?... లేదా వారికి తెలిసే చేస్తున్నారా...? అనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ వార్డు పరిధి ముఖ్యంగా సర్వే నెంబర్ 86, 274 లలో ఉన్న భూములు ఎక్కువుగా కబ్జాలకు లోనౌతున్నాయని చెప్పారు. వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తులు కార్పొరేటర్ కు ముఖ్య అనుచరులు, ఆశా వర్కర్, ఆ ప్రాంత వాలెంటరీ లు ఇద్దరూ కలిసి సర్వే నెంబర్ 274 లో సుమారు 500 గజాల భూమిని కబ్జా చేశారని అందుకు ఆధారాలు కూడా తమవద్ద ఉన్నాయన్నారు. ఈ కబ్జాపై స్థానిక ఎం ఆర్ ఓ ని కలిసి పిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. అంతే కాకుండా ఈ వార్డులో ప్రజలు ఏ ఒక్కరూ నూతనంగా ఇల్లు నిర్మించుకోవాలన్నా ఇక్కడి అధికార పార్టీ నాయకులకి ముడుపులు చెల్లించుకోవాలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్కరైనా మీకెందుకు డబ్బులు ఇవ్వాలని ప్రశ్నిస్తే మొన్న జరిగిన ఎన్నికలలో మీరు మాకు ఓటు వేయలేదు జనసేన పార్టీకి వేశారు కాబట్టి మేము ఎన్నికలలో రెండు, మూడు కోట్లు ఖర్చు పెట్టేం మాకేమైనా డబ్బులు చెట్టుకి కాస్తయ్య ఏమిటి అంటూ మేము ఖర్చుపెట్టిన డబ్బులును మీవద్దనుండే వసూలు చేసుకుంటామని అనడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అసలు ఎన్నికలలో డబ్బులు ఎవరు ఖర్చుపెట్టామన్నారు?... ప్రజలు ఖర్చుపెట్టామన్నారా..? ఏమిటని ప్రశ్నించారు. మీ అధికారం కోసం ఖర్చు చేసి ఇప్పుడు ప్రజలను పీడించడం, ప్రభుత్వ స్థలాలు కబ్జా చేయడం ఎంత వరకు సబబు అని అన్నారు. ఇప్పటికైనా ఈ వార్డు కార్పొరేటర్ అలాగే స్థానిక ఎమ్మెల్యే నాగ్గిరెడ్డి, రెవెన్యూ అధికారులు స్పందించి భూకబ్జాలకు పాల్పడుతున్నవారిపై చర్యలు చేపట్టాలని లేని యెడల జనసేన పార్టీ పోరు ఉదృతం చేస్తామని అలాగే ఈ కబ్జాల బాగోతం జిల్లా కలెక్టర్ అలాగే తమ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్యనాయకులు సడే రామారావు మజ్జి వాసు, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్‌పి రాజాచంద్ర కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతుల మీదుగా లక్షా 20 వేల నగదు పంపిణీ**

**సిఆర్‌పి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నేల చర్యలు తీసుకుంటామని హామీ**



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : నర్సీపట్నం మండల విద్యాశాఖలో సి ఆర్ పి గా పనిచేసి కరోనా కారణంగా మరణించిన రుత్తల రాజాచంద్ర కుటుంబానికి నర్సీపట్నం మండల పీ ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యాయులు అందరూ కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం సేకరణ చేయుట జరిగినది. అలా సేకరించిన అమౌంట్ 1,20,000/- ను శనివారం సాయత్రం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్ మరియు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు డి జి నాథ్ చేతులు మీదుగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు వరహాలనాయుడు, జి వి. రమేష్, మరియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లు అప్పారావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరి రామకృష్ణారావు, బాబిమాస్టారు, జిల్లా కౌన్సిలర్ బెన్నయ్య, అల్లవరప్రసద్ , బ్రహ్మాజీ, కె వి రమణ, బాలాజీ,ఆర్ కే నాయుడు లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ భాను ప్రతినిధితో మాట్లాడుతూ సిఆర్పి కుటుంబానికి ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన హామీ ఇచ్చారు

# బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కు ఉక్కు నిరసన సెగ



గాజువాక : బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ మండల పర్యటన సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపు మేరకు నిర్వాసిత గ్రామ ప్రజలు, ఉద్యోగులు తమ నిరసన తెలిపేందుకు పెద్ద ఎత్తున పెదగంట్యాడ లో మోహరించటం తో , అర్థాంత రంగా రాజ్యసభ సభ్యులు నరసింహారావు తన పర్యటన కార్యక్రమం రద్దు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు నిర్వాసిత గ్రామ ప్రజలు, నిర్వాసిత యువత,ఉక్కు ఉద్యోగులు రామాలయం వద్ద జరిగిన బహిరంగ సభలో తమ నిర్వాసిత గ్రామ ప్రజల నిరసన కారణంగానే జీవీఎల్ నరసింహారావు పలాయనం చిత్తగించారని ఎద్దేవా చేశారు. ఆయనే కాదు బీజేపీ నుంచి కేంద్ర రాష్ట్ర నాయకులు ఎవరొచ్చినా ఇలాంటి స్వాగతమే లభిస్తుందని హెచ్చరించారు.

విశాఖ బీజేపీ నాయకులు విశాఖ ఉక్కు పోరాటానికి సహకరించి అవసరమైతే కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

దఫా, దఫాలుగా నాయకులని ఆహ్వానాలు పలికి కవ్వింపు చర్యలకు పాల్పడితే మీ ఇళ్ళని ముట్టడించాల్సివస్తుందని హెచ్చరించారు.

జీవీఎల్ నరసింహారావు తెలుగు వాడై కూడా తెలుగు ప్రజల కి అన్యాయం చేయడం తగదని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా తెలుగు ప్రజల అభీష్టానికి అనుగుణంగా ప్రభుత్వ రంగం లో కొనసాగించేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. రాష్ట్ర భాజపా శ్రేణులు తెలుగు ప్రజల కి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించక పోవడం శోచనీయం అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర, కొ-కన్వీనర్ గంధం వెంకట్రావు, సీఐటీయూ, శ్రీనివాస్, కన్నబాబు, ఏఐటీయూసీ నందిక తాతారావు, హెచ్ ఎం ఎస్. జి గణపతిరెడ్డి, దొమేటి అప్పారావు. వైస్సార్ టీ యు సి గొందేశి వెంకటరమణ రెడ్డి, పిట్టా రెడ్డి, టీఎన్టీయూసీ బొడ్డి పైడిరాజు, నిర్వాసితుల నాయకులు పులి రమణ రెడ్డి, మంత్రి శంకరనారయన, మరియు గొందేశి ప్రభాకర్ రెడ్డి, నమ్మి అప్పలనాయుడు, ఎం పరదేశి, నమ్మి అప్పారావు, మరియు యవ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా సత్యదేవుని ప్రాకార సేవ..



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శనివారం శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధ భరితమైన పుష్పములతో అలంకరించి తిరుచ్చివాహనంపై ఆశీనులు గావించి శ్రీ స్వామివారి ఆలయ ప్రాంగణంలో వేదపండితుల మంత్రోచ్ఛరణ. భక్తుల గోవింద నామస్మరణ. మంగళవాయిద్యాల నడుమ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు,ఆలయ అర్చకులు,ఆలయ ఏఈవో ఎం.కే.టీ.వీ.ప్రసాద్,సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్,టెంపుల్ ఇన్స్పెక్టర్ అడ్డాల.గోవిందు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,00,116/- విరాళం



అన్నవరం.... తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా అమలాపురం కు చెందిన సలాది.లక్ష్మి సుభద్ర రూ.1,00,116/- విరాళమును దేవస్థానం ఏఈవో దామెర.కృష్ణారావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో నవంబర్ 11వ తేదీన అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా ఏఈవో కృష్ణారావు దాతలను అభినందించారు.

# వ్యాక్సినేషన్, ఉచిత రేషన్ ను పర్యవేక్షించిన బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం : కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఉచిత రేషన్ ను , వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శనివారం యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పర్యవేక్షించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి నాయకులు కొలపర్తి శ్రీను హాజరయ్యారు . ఈ సందర్భంగా బిజెపి నాయకులు స్థానిక పిహెచ్ సి లో కోవిద్ వ్యాక్సినేషన్ కు సంబందించి వైద్యాధికారిణి ఆలేఖ్యను అడిగి తెలిసికున్నారు . అలాగే మడుతూరు , దోసూరు గ్రామాలలో ఉచిత రేషన్ బియ్యాన్ని ఎంతమంది తీసుకున్నారు అనే దానిపై , వారి సమస్యలపై అడిగి తెలిసికున్నారు . ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు రాజాన రాజు , మేరుగు కాసుబాబు , పల్లి రాజుబాబు , బండారు కన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చార్టర్డ్ అకౌంటెంట్ సింధు అనుమానాస్పద మృతి

విజయవాడ: కృష్ణా జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఓ యువ చార్టెడ్ అకౌంటెంట్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ ఘటన మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మృతి చెందిన చెరుకూరి సింధు కొద్ది రోజులుగా ప్రసేన్ అనే వ్యక్తితో సన్నిహితంగా ఉంటున్నారు. ఆ వ్యక్తి ఇంట్లోనే సింధు ఉరి వేసుకొని కనిపించారు. అదీ కాకుండా సింధు ముఖంగాపై గాయాలు కనిపించడంతో.. తమ కూతురిది ఆత్మహత్య కాదని ఆమె తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. సింధుతో సన్నిహితంగా ఉంటున్న ప్రసేన్ కుమార్ తమ కుమార్తెను హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు ప్రేమ వ్యవహారం కారణమని సమాచారం. అయితే సింధు,ప్రసేన్‌ల ప్రేమ వివాహానికి పెద్దలు అంగీకరించలేదని తెలుస్తోంది. దీంతో లాక్‌డౌన్ అనంతరం సింధు.. ప్రసేన్ ఇంట్లోనే ఉంటునట్లు సమాచారం.

## ఏపీ బాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తోట మనోహర్ మృతి

నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తోట మనోహర్ హఠాన్మరణం చెందారు. హైదరాబాద్ నుంచి నెల్లూరు వస్తుండగా గుండెపోటు?కు గురై ప్రాణాలు విడిచారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. తోట మనోహర్ మృతిపట్ల బ్యాట్మింటన్ క్రీడాకారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల దీక్షలకు జనసేన పార్టీనేతలు సంఘీభావం



గాజువాక : ప్రభుత్వంకి ప్రజలకి వారధిలా ఉన్న జర్నలిస్ట్ లకే న్యాయం జరగపోతే ఇక సామాన్య ప్రజలకి ఎలా న్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని జనసేన పార్టీ గాజువాక ఇంచార్జ్ కోన తాతారావు ప్రశ్నించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాత గాజువాక కూడలిలో గాజువాక జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు చేపట్టిన నిరాహార దీక్షలు శనివారం తో నాలుగోరోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరానికి గాజువాక నియోజకవర్గంజనసేన పార్టీ ఇంచార్జ్ కోన తాతారావు, జీవీఎంసీ 70వ వార్డు జనసేన పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు లంకల మురళీ దేవి లు చేరుకొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శవారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ సిపి పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ విలేకరులకు అక్రిడేషన్ కార్డులును ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన లో ఒక్క జర్నలిస్టులకె సరైన న్యాయం జరగడం లేదని అన్నారు. చిన్న పత్రికలైనా రోజు, వార, పక్ష, మాస పత్రికలకు జీఎస్టి నిబంధనలతో అక్రిడేషన్లు మంజూరు చేయకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దీక్ష లో పాల్గొన్న వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా కుటుంబాలని పక్కనబెట్టి విధుల నిర్వహణ లో చనిపోయిన జర్నలిస్టులకు ఇప్పటికీ న్యాయం జరగలేదన్నారు. 60 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పది వేల రూపాయల పెన్షన్ అందజేయాలని అలాగే జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని కాకుండా జర్నలిస్టుల పిల్లలకు ఎల్కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్యను అందించాలని అలాగే స్థానిక పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల బతుకులు మారడం లేదని గాజువాక జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో నైనా మేలు జరుగుతుందని ఆశించిన జర్నలిస్టులకు నిరాశ ఎదురైందని అసోసియేషన్ ప్రతినిధులు ఆవేదనను వెలిబుచ్చారు. ప్రభుత్వం తమ కోరికలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఈ దీక్షా శిబిరంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షుడు కె.రాము ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.పరసురం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పితాని ప్రసాద్ బాలు, రాష్ట్ర నాయకులు వెంకట్, గాజువాక జర్నలిస్ట్ మెంబర్ వసంత్, నీరుకొండ నాయుడు, సునీల్, గాజువాక జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు,జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్చక సమస్యలపై చొరవ అవసరం

- వంశపారంపర్య హక్కులను అమలు చేయాలి
- స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు
- స్వామీజీని కలిసిన దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ



రుషికేష్ : ఆలయాల్లో అర్చకులకు కల్పించిన వంశపారంపర్య హక్కులను వెంటనే అమలు చేయాలని శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి ప్రభుత్వానికి సూచించారు. అర్చకుల డిమాండ్లపైనా చొరవ చూపాలన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీమోహన్ రిషికేష్ వెళ్ళి చాతుర్మాస్య దీక్ష చేపట్టిన విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వాములను కలిశారు. పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్నారు. స్వాత్మానందేంద్ర స్వామి చేతుల మీదుగా శ్రీ శారదా స్వరూప రాజశ్యామల చంద్రమౌళీశ్వరులకు నిర్వహించిన పీఠపూజలో పాల్గొన్నారు. అనంతరం ఇటీవల దేవాదాయ, ధర్మాదాయ శాఖలో తీసుకొచ్చిన మార్పులను స్వామి స్వరూపానందేంద్రకు వివరించారు. ఈ సందర్భంగా అర్చకుల డిమాండ్లపై చొరవ చూపాలని ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీ మోహన్ కు స్వామీజీ సూచించారు. కోవిడ్ నేపథ్యంలో ఆన్‌లైన్ ద్వారా పూజలు, వ్రతాలు చేపట్టడం ద్వారా మంచి స్పందన వచ్చిందని, దేవాదాయశాఖకు ఆదాయం పెరిగిందని ప్రిన్సిపల్ సెక్రటరీ స్వామీజీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ చర్యలను స్వామీజీ ప్రశంసించారు. జీర్ణావస్థకు చేరిన ఆలయాల పునర్నిర్మాణం, మరమ్మతుల కోసం చర్యలు తీసుకోవాలని స్వామీజీ సూచించారు.

## లాక్‌డౌన్ ఎత్తేయాలంటూ వీధుల్లోకి.. 250మంది అరెస్టు

మెల్‌బోర్న్: కరోనా కట్టడికి ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్‌ను ఎత్తివేయాలంటూ ఆస్ట్రేలియాలో పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. దేశంలోని పలు నగరాల్లో శనివారం నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగారు. మెల్‌బోర్న్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. వేలాదిగా రోడ్లపైకి వచ్చిన ఆందోళనకారులను అడ్డుకొనేందుకు పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేయగా.. వాటిని దాటుకొని ముందుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు నిరసనకారులపై పెప్పర్ స్ప్రే చల్లారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.

## తిరుపతి వెంకన్నను దర్శించుకున్న విశాఖ మేయర్



తిరుమల / తిరుపతి :- మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కుటుంబ సమేతంగా తిరుపతి వెంకటేశ్వర స్వామిని శనివారము దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారిని నగర ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నామని తెలిపారు.

## వైకాపా తీరుపై మండిపడ్డ లోకేశ్

అమరావతి: ఆడపిల్లలపై జరిగే అన్యాయాల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రంలో పలు అమానవీయ ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. గుంటూరులో బాలికపై అత్యాచారయత్నం రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత దారుణానికి పాల్పడిన వారికి శిక్ష వేయకుండా కేవలం సస్పెండ్ చేసి చేతులు దులుపేసుకున్నారని మండిపడ్డారు. వైకాపా పాలనలో 500 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగాయని..ఒక్క కేసులోనూ నిందితులకు శిక్ష పడలేదని ఆగ్రహించారు. మహిళలకు రక్షణ కల్పించడం కోసం తెదేపా వివిధ రూపాల్లో గళమెత్తినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. మహిళ భద్రతకు సరైన చర్యలు తీసుకునే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని తేల్చి చెప్పారు.

## శ్రీ వరాహ లక్ష్మి నృసింహస్వామివారిని దర్శించుకున్న మంత్రి అవంతి శ్రీనివాస్



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారిని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ శనివారంనాడు దర్శించుకున్నారు అనంతరం కొండ దిగువున గల స్వామివారి వరాహ పుష్కరిణిని మంత్రి అవంతి శ్రీనివాస్ ఈఓ సూర్యకళ సందర్శించారు. పుష్కరిణిని శుభ్రపరచాలని చుట్టూ వాకింగ్ ట్రాక్ బెంచీలు నిర్మించాలని సూర్యకళకు మంత్రి అవంతి సూచించారు. పుష్కరిణి సుందరీకరణ చేపట్టాలన్నారు. గతంలో అనేక కారణాలవల్ల అభివృద్ధి చెందలేదని ఇప్పుడు ఆహ్లాదకరంగా మార్చాలన్నారు మంత్రి అవంతి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ట్రస్టు బోర్డు సభ్యులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## అఫ్ఘాన్‌లో ఏపీ కార్మికుల కోసం ప్రత్యేక కాల్ సెంటర్

అమరావతి: అఫ్ఘానిస్థాన్‌లో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అక్కడ చిక్కుకున్న ఏపీ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్లను ప్రకటించింది. ఏపీ కార్మికులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు కార్మికశాఖ ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్టు ఆశాఖ కమిషనర్ రేఖారాణి స్పష్టం చేశారు. అఫ్ఘనిస్థాన్‌లో ఉన్న కార్మికులు, వారికి సంబంధించిన వారి వివరాలను 0866-2436314కు లేదా 91-7780339884 నెంబర్లకు ఫోన్ చేసి చెప్పాలని కార్మిక శాఖ వెల్లడించింది. వీటికి అదనంగా మరో రెండు నెంబర్లను కూడా అందుబాటులో ఉంచుతున్నట్టు ప్రకటించింది. ౦919492555089, 8977925653 నెంబర్లకు కూడా అఫ్ఘన్ కార్మికులకు సంబంధించిన వివరాలను తెలియజేయవచ్చని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అఫ్ఘన్ లో చిక్కుకున్నవారిని వెనక్కు రప్పించే ప్రయత్నంలో భాగంగా ఈ టోల్ ఫ్రీ నెంబర్లను ప్రకటించినట్టు కార్మిక శాఖ వెల్లడించింది.

## స్కూలు బస్సులు ఫిట్నెస్ ఉంటేనే తిప్పాలి



విశాఖపట్నం : విద్యా సంస్థల వాహనాలకు సామర్ధ్యం (ఫిట్నెస్) ఉంటేనే, వాటిని ఉపయోగించాలని డి.టి.సి రాజ రత్నం తెలియజేశారు. శనివారం మాధవదారలోని ఉప రవాణా కమీషనర్ కార్యాలయంలో విద్యా సంస్థల వాహన యజమానులకు, ఆ బస్సు ఆపరేటర్లకు వాహనాల ఫిట్నెస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆగష్టు16 వ తేదీ నుంచి విద్యా సంస్థలను తిరిగి ప్రారంభించినందున, ఫిట్నెస్ కలిగిన వాహనాలను మాత్రమే ఉపయోగించాలని, రవాణా కార్యాలయాలు యధావిధిగా పనిచేస్తున్నందున, ఫిట్నెస్ లేకుండా మిగిలిన వాహనాలకు ఫిట్నెస్ చేయించాలని తెలియజేశారు. సెప్టెంబర్ 1 వ తేదీ నుండి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక తనిఖీలను నిర్వహించి ఫిట్నెస్ లేని బస్సులను సీజు చేస్తామని తెలియజేశారు.

అలాగే, స్కూలు బస్సులలో కోవిడ్ తగిన ప్రవర్తనను పాటించాలని, సానిటైజరును బస్సులలో ఏర్పాటు చేసి విద్యార్థులకు తప్పనిసరిగా చేతులను సానిటైజర్ తో ఎప్పటికపుడు శుభ్రం చేసుకోవాలని, సామాజిక దూరం పాటించాలని, మాస్కులను ధరించాలని, పై నిబంధనలన్ని కూడా విద్యార్థులు పాటించేలా స్కూలు యాజమాన్యం మరియు బస్సు డ్రైవర్లు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. నో మాస్క్ - నో రైడ్ ను తప్పనిసరిగా అమలు చేయాలని తెలియజేశారు.

## ఆర్సీబీ జట్టులోకి ముగ్గురు కొత్త ఆటగాళ్లు..

ఇంటర్నెట్ డెస్క్: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) జట్టులో ముగ్గురు కొత్త ఆటగాళ్లు చేరనున్నారు. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపా స్థానాన్ని శ్రీలంక ఆల్‌రౌండర్ వానిందు హసరంగ భర్తీ చేయనుండగా.. డానియల్ సామ్స్ స్థానంలో శ్రీలంక పేసర్ దుష్మంత చమీరా, ఫిన్ అలెన్ స్థానంలో సింగపూర్ ఆల్‌రౌండర్ టిమ్ డేవిడ్ జట్టులోకి రానున్నారు.

ఈ విషయాన్ని ఆర్సీబీ ట్విటర్ ద్వారా వెల్లడించింది. ఇటీవల శిఖర్ ధావన్ కెప్టెన్సీలో శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌లో వానిందు హసరంగ ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచాడు. ఇక, టిమ్ డేవిడ్ విషయానికొస్తే.. బిగ్‌బాష్ లాంటి టోర్నీలు ఆడిన అనుభవం ఉంది. యూఏఈ వేదికగా వచ్చేనెల 19న ఐపీఎల్ 14 పున:ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.

## వృక్షా బంధంతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

- జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం :- వృక్షా బంధంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన పేర్కొన్నారు. శనివారం ఆమె గ్రీన్ క్లైమేట్ టీం ఆధ్వర్యంలో డి.ఆర్.ఎం. ఆఫీస్ కార్యాలయం వద్ద ఉన్న సుమారు 130 సం. రాల వయస్సు కలిగిన మర్రి చెట్టుకు రాఖీ కట్టి, పసుపు, కుంకుమ అద్ది హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ డా. జి. సృజన మాట్లాడుతూ అన్నా చెల్లిల్లు, అన్నా తమ్ముళ్ళ అనుబంధానికి చిహ్నంగా రాఖీ ఎలా కట్టుకుంటామో అదే విధంగా మనకు ప్రాణ వాయువును అందిస్తున్న చెట్లను రక్షాబంధం కట్టి వాటిని నిరంతరం కాపాడుకోవాలని సూచించారు. నేడు ఆధునీకరణ పేరుతొ జరుగుతున్న అభివృద్ధితో పాటు పర్యావరణంలో మార్పులు ఏర్పడి, కాలుష్యం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాలుష్యాన్ని తగ్గించుకోవడం కొరకు ప్రతి వ్యక్తీ కనీసం 10 మొక్కలు నాటి అవి సంరక్షించు కోవాలని పిలుపునిచ్చారు. జివిఎంసి పరిధిలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని, వైమానిక దళం వారి ఆధ్వర్యంలో హెలికాప్టర్ల ద్వారా జివిఎంసికి చెందిన కొండవాలు ప్రాంతలోరెండు లక్షల విత్తన బంతులను జల్లించామని తెలిపారు. మానవాళి మనుగడకు మొక్కలే ఆధారమని నేడు మనం మొక్కలు పెంచకపోతే కాలుష్యం పెరిగి అతివృష్టి, అనావృష్టి ఏర్పడి పంటలు పండక, మానవులతో పాటు పశు పక్ష్యాదులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఇందుకు ప్రజలలో చైతన్యం చేసి, విద్యార్థులచే పాఠశాలలు, కాలేజీల ఆధ్వర్యంలో చెట్ల నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపకులు జె.వి.రత్నం, యు.ఎన్.డి.పి. ప్రతినిధి స్వప్న, విశాక వ్యాలి స్కూలు ప్రతినిధి శ్రీనివాస రావు, విశ్రాంత ఉద్యోగి సాంబ శివరావు, జి.సి.టి. ప్రతినిధి పి. లలిత తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను అధిగమించి ముందడుగు వేయాలి

### శాసనసభాపతి తమ్మినేని సీతారామ్



శ్రీకాకుళం, ఆగష్టు 21 : సచివాలయంలో సంక్షేమ పథకాలకు ఆన్ లైన్ చేసే సమయంలో తలెత్తు తున్న 6 స్టెప్ వేలిడేషన్ సాంకేతిక సమస్యలను అధిగమించి ప్రత్యామ్నా యంతో ముందుకు వెళ్లాలని శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ పేర్కొన్నారు. శనివారం ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గల శారదా కళ్యాణ మండపంలో సచివాలయంలో ఇబ్బంది పెడుతున్న 6స్టెప్ వేలిడేషన్పై సభాపతి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో 6 స్టెప్ వేలిడేషన్ నందు తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా అర్హులైన నిరు పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదని చెప్పారు. సచివాలయంలో సంక్షేమ పథకాల కొరకు ఆర్జీదారుని వివరాలను ఆన్ లైన్ చేసేటప్పుడు ఎక్కువగా ఇబ్బంది పెడుతున్న విషయం 6 స్టెప్ వేలిడేషన్ అని అన్నారు. ఈ అడ్డంకి వల్ల అర్హులైన పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందటం లేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు. వాటిని అధిగమించే విధంగా ప్రత్యామ్నాయంతో ముందుకు వెళ్లాలని, నిజమైన అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సభాపతి సూచించారు. సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తినపుడు సంబంధిత అధికారులతో చర్చించి ఎప్పటికపుడు వాటిని నివృత్తి చేసుకొని ముందడుగు వేయాలని కోరారు. తొలుత సచివాలయం సిబ్బందితో మాట్లాడిన సభాపతి 6 స్టెప్ వేలిడేషన్ లో తలెత్తే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భూమి లేనివారికి ఉన్నట్లు, నాలుగు చక్రాల వాహనాలు లేనివారికి వాహనాలు ఉన్నట్లు చూపిస్తున్నాయని, అలాగే విద్యుత్ బిల్లు ఎక్కువగా రావడం, ఆదాయపు పన్ను కట్టినట్టు చూపించడం ఈ నాలుగు విషయాల పై ఎక్కువగా ఇబ్బందులు వస్తున్నాయని సభాపతికి వివరించారు. ఈ విషయంపై సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది లేవనెత్తిన పలు సమస్యలపై సలహాలు, సూచనలు చేసారు. అనంతరం మాట్లాడుతూ సాంకేతిక పరమైన అంశాలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని నివృత్తి చేస్తామని జె.సి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ప్రజా ప్రతినిధులు, ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు మండలాల తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్ యం.రవిసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com